Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, ఆగస్టు 9, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ప్రధాని మోదీ, రాష్ట్రపతి ముర్ము రాఖీ శుభాకాంక్షలు



న్యూఢిల్లీ: నేడు(శనివారం) దేశవ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు జరుగుతున్నాయి. అక్కాచెల్లెళ్లు తమ అన్నదమ్ములకు రాఖీలు కడుతూ, తీపి తినిపిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రపతి ముర్ము తన 'ఎక్స్'ట్వీట్‌లో.. రక్షా బంధన్ శుభ సందర్భంగా, భారతదేశంతోపాటు విదేశాలలో నివసిస్తున్న తోటి పౌరులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను' అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ 'ఎక్స్'లో 'రక్షా బంధన్ ప్రత్యేక సందర్భంగా శుభాకాంక్షలు' అని రాశారు.

## త్వరలోనే బీఆర్ఎస్ ఖాళీ

- పలువురు గులాబీ మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాతో టచ్‌లో ఉన్నారు
- రేపు బీజేపీలోకి గువ్వల బాలరాజు
- అసంతృప్తిగా ఉన్న కాంగ్రెస్ నేతలు సమయం కోసం ఎదురుచూస్తున్నారు
- బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు రాంచందర్‌రావు



## ధర్మస్థల కవరేజీపై మీడియాకు అడ్డుకట్ట వేయలేం

- చాలా అరుదైన కేసుల్లోనే 'గ్యాగ్ ఆర్డర్'
- సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టీకరణ, 15వ ప్రదేశంలో తనిఖీలు ప్రారంభం



2లో

## స్పోకెన్ ఇంగ్లీష్ తరహాలో స్పోకెన్ తమిళం

- కేంద్ర ప్రభుత్వ విద్యా విధానానికి ప్రత్యామ్నాయంగా సొంత విధానాన్ని ప్రకటించిన సీఎం స్టాలిన్
- విద్యను మునుపటిలా రాష్ట్ర జాబితాలో చేర్చాలని..
- నీట్ పరీక్షలు రద్దుకు కేంద్రాన్ని కోరతామని వెల్లడి



# సీబీఐ విచారణ జరిపించాలి

## ఫోన్ ట్యాపింగ్‌పై బండి సంజయ్

### సీబీఐ నేరుగా విచారించే పక్షంలో కేసీఆర్, కేటీఆర్‌లను ఎప్పుడో జైల్లో వేసేవాళ్లమన్న కేంద్రమంత్రి



హైదరాబాద్: బీఆర్ ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహా రంపై సీబీఐతోవిచారణ జరిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) జరిపే విచారణపై తమకు నమ్మకం లేదని అన్నారు. సిట్ విచారణ పేరుతో డ్రామాలు ఆపాలని వ్యాఖ్యానించారు. సీబీఐ విచారణ కోరుతూ లేఖ రాస్తే విచారణకు ఆదేశించేందుకు కేంద్రం సిద్ధం ఉందన్నారు. సీబీఐ నేరుగా విచారణ చేసే అధికారముంటే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌లను ఎప్పుడో జైల్లో వేసేవాళ్లమని అన్నారు. ట్యాపింగ్‌లో భాగంగా కాంట్రాక్టర్లు, ఇతర వర్గాల వారిని బెదిరించి వేలకోట్ల వసూళ్లకు పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చినందున దీని దర్యాప్తును ఈడీకి కూడా అప్పగించాలన్నారు. కేసీఆర్‌తో సీఎం రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని, అందుకే కేసీఆర్ కుటుంబానికి రేవంత్ క్లీన్‌చిట్ ఇచ్చారన్నారు. ట్యాపింగ్ కేసులో బాధితుడు, ప్రస్తుతం సీఎంగా ఉన్న రేవంత్ కూడా

(మిగతా 2వ పేజీలో)



# ఓట్ చోరీపై దేశవ్యాప్త ఉద్యమం

### జయప్రకాశ్ నారాయణ్ 'సంపూర్ణ విప్లవం' స్థాయిలో నిర్మాణానికి 'ఇండియా' యోచన

### దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన..రాహుల్ గాంధీ 'ఓట్ చోరీ' ప్రజెంటేషన్

### బీజేపీకి నష్టమే అంటున్న రాజకీయ వర్గాలు

### ఓటరుకార్డు-ఆధార్ అనుసంధానంతో బోగస్ ఓట్లకు చెక్‌పడుతుంది: ఈసీ వర్గాలు

న్యూఢిల్లీ, దేశవ్యాప్తంగా వివిధ మార్గాల్లో ఓట్లను కొల్లగొట్టేందుకు బీజేపీతో ఎన్నికల సంఘం కుమ్మక్కు అయిందన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానం, దాని పరిధిలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్ ఓటర్ల జాబితా ఆధారంగా ఆయన ఇచ్చిన 'ఓట్ చోరీ' ప్రజెంటేషన్‌కు మంచి స్పందన వచ్చిందని ఇండి కూటమి భావిస్తోంది. దీనిని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లి, బీజేపీని ఎండగట్టేందుకు సిద్ధమైంది. గతంలో ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా జయప్రకాశ్ నారాయణ్ నిర్మించిన 'సంపూర్ణ విప్లవం' ఉద్యమం తరహాలో దేశవ్యాప్తంగా ప్రజా ఆందోళనను లేవనెత్తాలని ఇండి కూటమి నేతలు నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని, ఎన్నికలు జరగనున్న బిహార్‌లో దూకుడుగా వ్యవహరించాలని భావిస్తున్నట్టు సమాచారం. గురువారం సాయంత్రం రాహుల్ నివాసంలో విందు భేటీలో

(మిగతా 2వ పేజీలో)



## మూసీ పునరుద్ధరణే శాశ్వత పరిష్కారం

### ::: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: హైదరాబాద్‌లో వరద నిర్వహణకు మూసీ పునరుజ్జీవమే ప్రత్యామ్నాయమని, భారీ వర్షాలు పడిన తట్టుకునేలా వ్యవస్థల ప్రక్షాళన, ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అధికారులను సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నీటి ప్రవాహనికి వీలుగా డ్రైనేజీ ల్లో అంతరాయం లేకుండా, చిక్కుల్లేకుండా చ ర్యలు చేపట్టాలని, చెరువులు, కుంటలు, నాలాలు, ఎస్టీపిల ద్వారా మూసీకి అనుసంధానించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. నగరంలో భారీ వర్షాలు కురిసి నా తట్టుకునేందుకు వీలుగా వ్యవస్థలను ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆ దేశించారు. వరద నీటి ప్రవాహనికి ఉన్న అడ్డంకులను అధిగమించటంతో పాటు భవిష్యత్ త రాలకు ఉపయోగపడే అభివృద్ధికి వీలుగా ప నులు చేపట్టాలని ఆయన ఆదేశించారు. వర్షాల తో నగరం అతలాకుతలం కాకుండా ఉండేందు కు, జనజీవనం అస్తవ్యస్తం కాకుండా ఉండాలం టే అత్యవసరంగానే

(మిగతా 2వ పేజీలో)

# ఉజ్వలకు రూ.12 వేల కోట్లు

2లో




### 2025-26 సంవత్సరానికి కేటాయింపు

### సాంకేతిక విద్యా సంస్థల అభివృద్ధికి ఎంఈఆర్ఐటీఈ.. రూ.4,200 కోట్లు

### ప్రభుత్వరంగ చమురు సంస్థలకు 30 వేల కోట్లు.. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 8: కేంద్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. శుక్రవారం ఢిల్లీలో ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై)ను కొనసాగించేందుకు ఆమోదం తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ పథకానికి రూ.12,000 కోట్లు కేటాయించింది. పీఎంయూవైతో దేశవ్యాప్తంగా 10.33 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. దేశంలోని పేద మహిళలకు ఎల్పీజీ కనెక్షన్లు అందించేందుకు గాను 2016 మేలో ఈ పథకాన్ని ప్రారంభించారు. 14.2 కిలోల వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.300 సబ్సిడీ ఇస్తూ, ఏడాదికి 9 సిలిండర్ల వరకు (మిగతా 2వ పేజీలో)



# ఆధారాలు చూపించు, లేదంటే క్షమాపణ చెప్పు

## ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై బండి సంజయ్‌పై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

### 48 గంటల్లోగా క్షమాపణ చెప్పాలని గట్టిగా డిమాండ్

### లేకపోతే పరువునష్టం దావా వేస్తానని తీవ్ర హెచ్చరిక

### త్వరలోనే లీగల్ నోటీసులు పంపుతామని వెల్లడి

### బండికి కనీస పరిజ్ఞానం కూడా లేదంటూ ఘాటు విమర్శలు

కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తనపై చేసిన ఆరోపణలను 48 గంటల్లోగా వెనక్కి తీసుకుని, బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బండి సంజయ్‌పై పరువునష్టం దావా వేసి కోర్టుకు ఈడుస్తానని కేటీఆర్ గట్టిగా హెచ్చరించారు. ఈ మేరకు త్వరలోనే ఆయనకు అధికారికంగా లీగల్ నోటీసులు పంపనున్నట్లు స్పష్టం చేశారు. కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్, రాజకీయ లబ్ధి కోసమే తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు సంబంధించి

(మిగతా 2వ పేజీలో)



# త్వరలోనే బీఆర్ఎస్ ఖాళీ

నాగర్‌కర్నూల్,: బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆదివారం బీజేపీలో చేరబోతున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు ప్రకటించారు. గులాబీ పార్టీ త్వరలోనే ఖాళీ కాబోతోందని, బాలరాజు చేరికనే అందుకు సంకేతమని తెలిపారు. బీఆర్ఎస్ నాయకత్వంపై ఆ పార్టీ నేతలు నమ్మకం కోల్పోయారని చెప్పారు. శుక్రవారం రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్‌కు చెందిన పలువురు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. కారు పార్టీలో అంతర్గత కుమ్ములాటలు రోడ్డున పడుతున్నాయని, ఈ పరిస్థితిలో వారికి బీజేపీయే ప్రత్యామ్నాయంగా కనిపిస్తోందని వివరించారు. కాంగ్రెసలో కొంత మంది తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, వారంతా సమయం కోసం చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎసలకు చెందిన కొందరు రాజకీయ ప్రముఖులకు బీజేపీ వేదిక కాబోతోందని వెల్లడించారు. వీరితో పాటు యువత, మేధావులు, విద్యావేత్తలను కూడా బీజేపీలో చేరాలని ఆహ్వానిస్తున్నట్లు రాంచందర్‌రావు చెప్పారు. కాగా, నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుతో బీజేపీలోకి వెళ్లాలనుకున్న మరో ముగ్గురు మాజీ ఎమ్మెల్యేల చేరిక పలు కారణాల వల్ల వాయిదా పడినట్లు తెలిసింది. కమలం అధిష్ఠానంతో చర్చలు సఫలీకృతమైతే అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహాం కూడా బీజేపీ గూటికి వెళతారనే ప్రచారం బలంగా జరుగుతోంది. ఫామ్‌హౌసలో ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ఉన్న మరో మాజీ ఎమ్మెల్యే కూడా కాషాయ కండువా కప్పుకునేందుకు సిద్ధమవుతున్నట్లు సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరుగుతోంది.

## ఉజ్వలకు రూ.12 వేల కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

అందజేస్తున్నారు. మరోవైపు సాంకేతిక విద్యా సంస్థల అభివృద్ధికి ఉద్దేశించిన 'మల్టీడిసిప్లినరీ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ ఇంప్రూవ్‌మెంట్ ఇన్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎంఈఆర్ఐటీఈ)' పథకానికి కూడా కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2025-26 నుంచి 2029-30 ఆర్థిక సంవత్సరం వరకు ఈ పథకం అమలు కోసం రూ.4,200 కోట్లు కేటాయించాలని నిర్ణయించింది. దీనికి తోడు మరో రూ.2100 కోట్లు ప్రపంచ బ్యాంకు నుంచి రుణంగా తీసుకోనుంది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా ఉన్న 275 ప్రభుత్వ, ఎయిడెడ్ సాంకేతిక విద్యా సంస్థలకు సాయం అందించనున్నారు. నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలను పెంచడమే ప్రధాన లక్ష్యంగా చేపడుతున్న ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 7.5 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనున్నట్లు అంచనా. వీటితోపాటు అసోం, త్రిపురలకు రూ.4,250 కోట్లతో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, తమిళనాడులో 'మరక్కానం-పుదుచ్చేరి' నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

## మూసీ పునరుద్ధరణే శాశ్వత పరిష్కారం ::: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి అ ధికారులను అప్రమత్తం చేశారు. త్రాగు నీరు, వ రద నీరు, డ్రైనేజీలు, ట్రాఫిక్ వ్యవస్థలను మరో వందేళ్ల భవిష్యత్ అవసరాలను అంచనా వేసుకొని కొత్త ప్రణాళిక సిద్ధం చేయాలని సిఎం ఆదేశించారు. ఢిల్లీ నుంచి శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాద్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి గురువారం రాత్రి హైదరాబాద్‌లో కురిసిన వర్షం, తలెత్తిన ఇబ్బందులు, అధిగమించేందుకు అనుసరించాల్సిన తక్షణ చర్యలపై అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.

### గురువారం రాత్రి హైదరాబాద్‌లో నాలుగు గంటల్లోనే 15 సెంటీమీటర్ల వర్షపాతం

అన్ని విభాగాల అధికారుల అభిప్రాయాలను సిఎం రేవంత్ అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ లో గురువారం రాత్రి అత్యధికంగా 15 సెంటీమీటర్ల వర్షం కురిసింది. దీంతో ట్రాఫిక్ స్తంభించటంతో పాటు లోతట్టు ప్రాంతాల్లో వరద నీటితో ముంపు పరిస్థితులు ఏర్పడ్డాయి. భారీ వర్షం ఒకేసారి కురవటంతో విపత్కర పరిస్థితులు తలెత్తాయి. తక్కువ వ్యవధిలో ఎక్కువ వర్షం పడటంతో జనజీవనం అస్తవ్యస్తమయ్యింది. సాధారణంగా మూడు నాలుగు నెలల్లో కురిసే వర్షపాతం మొత్తం ఒకే రోజున కుమ్మరించటంతో నగరం అతలాకుతలమయ్యిందని అధికారులు సిఎం రేవంత్‌తో తెలిపారు. వాతావరణ మార్పులే అందుకు ప్రధాన కారణమని, అందుకు తగినట్లుగా నగరంలో అన్నీ వ్యవస్థలను ఆధునీకరించాల్సిన అవసరముందని సిఎం అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో ఇప్పుడున్న రోడ్లు, డ్రైనేజీలు అయిదు సెంటీమీటర్ల వర్షం పడితే తట్టుకునే పరిస్థితి లేదని, ఒక్కోసారి 20 సెంటీమీటర్ల వర్షం నమోదవుతోందని అధికారులు ముఖ్యమంత్రితో పేరొన్నారు. హైదరాబాద్‌లో గురువారం రాత్రి కేవలం నాలుగు గంటల వ్యవధిలోనే కొన్ని ప్రాంతాల్లో 15 సెంటీమీటర్ల వర్షపాతం కురిసిందని, జూన్ నుంచి ఇప్పటివరకు జీహెచ్‌ఎంసీ పరిధిలో సాధారణంతో పోలిస్తే 16 శాతం వర్షపాతం ఎక్కువగా నమోదయ్యిందని అధికారులు సిఎంతో తెలిపారు.

### లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షితంగా ఉండేలా

అందుకే వాతావరణ మార్పులు, భారీ వర్షాలతో తలెత్తే ఈ విపత్కర పరిస్థితులను అధిగమించేందుకు విపత్తుల నివారణ నిర్వహణ ప్రణాళిక సమర్థవంతంగా అనుసరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎంత వర్షం పడినా గ్రేటర్ హైదరాబాద్‌లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా, వరద నీటితో ముంపు గురవ్వకుండా, లోతట్టు ప్రాంతాల ప్రజలు కూడా సురక్షితంగా ఉండేలా పకడ్బందీ విధానాన్ని అమలు చేయాలని, అందుకు వీలుగా రూపొందిస్తున్న మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును వెంటనే చేపట్టాలని సిఎం ఆదేశించారు. హైదరాబాద్ లో 55 కిలోమీటర్ల పొడవునా మూసీని పునరుద్ధరించటం ద్వారా పరివాహక ప్రాంతంతో పాటు నగరంలో ఉన్న అన్ని ప్రాంతాలు, కాలనీలన్నీ సురక్షితంగా ఉండటంతో పాటు లోతట్టు ప్రాంతాలు వరద ముంపునకు గురవకుండా ఉంటాయన్నారు. వరదనీటి ప్రవాహానికి అడ్డంకులు ఉన్నందునే నగరంలో ఈ దుస్థితి తలెత్తుతోందని అధికారులు అభిప్రాయపడ్డారు.

### వరద నీరు మూసీలోకి చేరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి

ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ లోని వరదనీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా నగరంలోని అన్ని వైపులా నుంచి వరద నీరు మూసీలోకి చేరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నగరంలో ఉన్న హుస్సేన్‌సాగర్, దుర్గం చెరువు, మీర్ అలం చెరువులతో పాటు ప్రతి చెరువు, కుంటలను నాలాల ద్వారా మూసీకి అనుసంధానం చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు. చెరువుల పునరుద్ధరణ, నాలాలను వెడల్పు ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సిఎం ఆదేశించారు. డ్రైనేజీల ద్వారా వచ్చే నీటిని ఎస్టీపీ (సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల) ద్వారా శుద్ధి చేసి మూసీలో స్వచ్ఛమైన నీటి ప్రవాహం ఉండేందుకు వీలుగా అభివృద్ధి పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నగరంలో ఎక్కడ వర్షం పడినా నీరు చెరువుల్లోకి, నాలాల్లోకి, అటునుంచి మూసీలోకి చేరేలా అనుసంధానం జరగాలన్నారు. మూసీలో స్వచ్ఛమైన నీటి ప్రవాహంతో హైదరాబాద్‌లో నీటి కష్టాలు తీరుతాయని సిఎం అన్నారు.

# ఓట్ చోరీపై దేశవ్యాప్త ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్న కూటమి నేతలంతా.. ఎన్నికల సంఘంపై రాహుల్ దాడి తీరును ప్రశంసించినట్టు తెలిసింది. రాహుల్ చేసిన ఆరోపణలు విపరీతంగా ప్రజల్లోకి వెళ్లడం, సాధారణ ప్రజలు దీనిపై మాట్లాడుకోవడం, సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం లభించడంపై అన్ని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. రాహుల్ ఆరోపణలు ప్రజల్లో ఏమాత్రం ప్రభావం చూపినా.. బీజేపీ పట్ల వ్యతిరేకతగా మారే అవకాశం ఉందని నేతలు అంటున్నారు. 2జీ కుంభకోణంతో నష్టం కేవలం ఊహాత్మకమేనని అప్పట్లో కాంగ్రెస్ నేతలు వాదించినా... కాంగ్రెస్ వేలకోట్ల అవినీతికి పాల్పడినట్టు ప్రజల్లోకి వెళ్లిందని, అది బీజేపీకి అనుకూలంగా మారిందని చెబుతున్నారు. ఇప్పుడు బీజేపీ ఓట్ల చోరీ చేయకపోయినా.. ప్రజల్లో ఆ అభిప్రాయం కలిగించడంలో కాంగ్రెస్ సఫలమైతే బీజేపీ దాని పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు.




### లోపాలు సాధారణమే.. చర్చే అసాధారణం..

రాహుల్ ఆరోపణలు, ప్రజెంటేషన్‌పై ప్రభుత్వవర్గాల్లో, మంత్రిత్వ కార్యాలయాల్లో విస్తృతంగా చర్చలు జరుగుతున్నట్టు ఓ అధికారి తెలిపారు. నిజానికి రాహుల్ లేవనెత్తిన అంశాలు.. దేశవ్యాప్తంగా స్థానికంగా జరుగుతున్నవేనని పేర్కొన్నారు. గ్రామాల్లో ఇంటి నంబర్లు సరిగా ఉండవని, అధికారులు ఏదో ఒకటి రాసుకుంటారని, దాన్ని బట్టి బీజేపీతో ఎన్నికల కమిషన్ కుమ్మక్కైనట్లు భావించలేమని స్పష్టంచేశారు. కానీ ఈ అంశాన్ని సరైన సమయంలో లేవనెత్తడం, బాగా ప్రజెంటేషన్ చేయడంతో ఎన్నికల సంఘం, బీజేపీ విశ్వసనీయతపై సందేహాలు మొదలయ్యాయని పేర్కొన్నారు. రాహుల్ చెప్పినట్టు బోగస్ ఓట్లు పద్దాయా అనేది ఎన్నికల్లో పార్టీ ఏజెంట్లు టిక్ చేసిన ఓటర్ల జాబితాలను చూస్తే వెల్లడవుతుందని, కానీ అదంతా జరిగి ఉండే అవకాశం లేదని చెప్పారు.

### ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించాలి

రాహుల్ ఆరోపణలతో జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాలంటే.. ప్రధానమంత్రి ముందుకొచ్చి అఖిలపక్ష సమావేశం నిర్వహించి, ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించాలని ఓ సీనియర్ రాజకీయ నాయకుడు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం విశ్వసనీయతను పునరుద్ధరించాలంటే కమిషనర్ల నియామకం పారదర్శకంగా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఎన్నికల వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు మోదీ ముందుకు రావాలన్నారు.

### ఓటరుకార్డు-ఆధార్ అనుసంధానంతో పరిష్కారం!

ఓటరుకార్డును ఆధార్‌తో అనుసంధానం చేస్తే బోగస్, డూప్లికేట్ ఓట్ల సమస్యకు చెక్ పడుతుందని ఎన్నికల కమిషన్ వర్గాలు చెబుతున్నాయి. లోక్‌సభ నుంచి పంచాయతీల వరకు ఒకే ఓటర్ల జాబితాను అనురించడంతోనూ ప్రయోజనం ఉంటుందని అంటున్నాయి. ఇక దేశంలో పౌరులకు అన్ని అవసరాలకు ఉపయోగపడేలా ఒకే కార్డును జారీ చేయాలనే ప్రతిపాదనపై చాలా రోజులుగా చర్చ జరుగుతోందని.. అది అమల్లోకి వస్తే ఓట్ల సమస్య తీరుతుందని స్పష్టం చేస్తున్నాయి.

# సీబీఐ విచారణ జరిపించాలి

విచారణకు హాజరై స్టేట్‌మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. శుక్రవారం దిల్‌కుశ గెస్ట్‌హౌస్‌లో ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.



### అలాంటప్పుడు విచారణ ఎందుకు?

'గతంలో బీఆర్ఎస్ దోచుకుంటే, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోంది. ఫోన్ ట్యాపింగ్ అడ్డుపెట్టుకుని కేసీఆర్ కుటుంబం వేల కోట్ల రూపాయలు దోచుకుంటే..ఆ సొమ్ములో వాటా కోసం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నట్లు కన్పిస్తోంది. ఆ సొమ్మును ఢిల్లీ పెద్దలకు కప్పం కట్టాలనుకుంటున్నారేమో..అందుకే కేసీఆర్ తానా అంటే రేవంత్‌రెడ్డి తందానా అంటున్నాడు. ఫోన్ ట్యాపింగ్‌లో కేసీఆర్‌కు రేవంత్ క్లీన్ చిట్ ఇస్తున్నడు. ఆయనను అరెస్ట్ చేయబోమని చెబుతున్నడు. సీఎం ఎవరు ఆ మాట చెప్పడానికి? అట్లాంటప్పుడు ఈ కమిషన్లు, ఈ విచారణలు ఎందుకు?..' అని సంజయ్ నిలదీశారు.

### కేసీఆర్, కేటీఆర్‌లను విచారణకు పిలుస్తారా?

'అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ కేసును విచారించిన జడ్జి ఫోన్లను ట్యాప్ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసీఆర్, కేటీఆర్‌లను సిట్ విచారణకు పిలవగలదా? కేసీఆర్, కేటీఆర్, మాజీ ఎంపీ సంతోష్‌కుమార్ మినహా ఎమ్మెల్సీ కవిత, ఆమె భర్త అనిల్, అప్పటి మంత్రి హరీశ్‌రావు, ఇతర మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతల ఫోన్లు, మావోయిస్ట్‌ల నుంచి ప్రమాదం పేరుతో నా ఫోన్‌తో పాటు అప్పట్లో టీపీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. మొత్తం 6,500 మంది ఫోన్లను కేసీఆర్ ప్రభుత్వం ట్యాప్ చేసింది. తన కుటుంబసభ్యులు, వ్యక్తిగత సహాయకులు, పనిమనుషుల ఫోన్లు, భార్యాభర్తల ఫోన్లు కూడా ట్యాప్ చేసి విన్నారు..' అని కేంద్రమంత్రి ఆరోపించారు.

### ఎస్ఐబీని అడ్డుపెట్టుకుని ట్యాపింగ్‌కు పాల్పడ్డారు..

'ఎస్ఐబీని అడ్డం పెట్టుకుని కేసీఆర్, కేటీఆర్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. రాజకీయ నాయకులతో పాటు వ్యాపారులు, సినిమావాళ్లు, ప్రొఫెసర్ల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. కాంట్రాక్టర్లను, లీడర్లను బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఎస్ఐబీ అధికారులు ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు, ప్రణీత్‌రావు క్షణక్షణం బాధపడేలా శిక్షవేయాలి. కానీ రేవంత్ ప్రభుత్వం వీరిని కాపాడే ప్రయత్నం చేస్తోంది. కాంట్రాక్టర్లు, ఇతర వర్గాల వారిని బెదిరించి వేలకోట్ల వసూళ్లకు పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చినందున దీని దర్యాప్తును ఈడీకి అప్పగించాలి. రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాస్తే వెంటనే ఈడీ విచారణ జరిపించేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది.

### డబ్బులు ఎవరు తిన్నారో తేల్చాలి..

ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దగ్గర రూ.7 కోట్లు పట్టుకున్నారు. మరికొందరు కాంగ్రెస్ వాళ్ల దగ్గర కోట్ల రూపాయలు పట్టుకున్నారు. ఆ పైసలన్నీ ఎటుపోయినయ్? ట్యాపింగ్ గ్యాంగ్ తిన్నారా? ట్విట్టర్ టిల్లు తిన్నాడా? తేల్చాలి..' అని సంజయ్ అన్నారు. అన్ని ఆధారాలు ఉన్నా కేసీఆర్ కుటుంబంలో ఒక్కరిని కూడా ఇంతవరకు అరెస్టు చేయలేదని దుయ్యబట్టారు. సిట్ విచారణ సందర్భంగా ట్యాపింగ్‌నకు సంబంధించి తన వద్ద ఉన్న సమాచారం, ఆధారాలు అందజేసినట్లు తెలిపారు. కాగా శుక్రవారం సంజయ్‌తో పాటు ఆయన పీఆర్‌వో పసునూరి మధు, వ్యక్తిగత సహాయకులు బోయినపల్లి ప్రవీణ్‌కుమార్, పోగుల తిరుపతి స్టేట్‌మెంట్లు కూడా పోలీసులు రికార్డ్ చేశారు. కాగా సిట్ విచారణకు వెళ్లే ముందు బంజారాహిల్స్‌లోని తన నివాసం వద్ద కూడా ఆయన మీడియాతో మాట్లాడారు.

## ధర్మస్థల కవరేజీపై మీడియాకు అడ్డుకట్ట వేయలేం

బెంగళూరు, కర్ణాటకలోని ధర్మస్థలలో మృతదేహాలు పూడ్చిపెట్టిన వివాదంపై మీడియా కవరేజీపై ఆంక్షలు విధించలేమని, అడ్డుకట్ట వేయలేమని సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారం తేల్చిచెప్పింది. అయితే ఆలయాన్ని నిర్వహిస్తున్న తమ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రచారంలో ఉన్న అవమానకర కంటెంట్‌ను తొలగించాలని కోరుతూ ధర్మస్థల ఆలయ ట్రస్టు కార్యదర్శి హర్షేంద్రకుమార్ దాఖలు చేసిన పిటిషన్‌పై కొత్త నిర్ణయం తీసుకోవాలని కర్ణాటక ట్రయల్ కోర్టును ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ రాజేశ్ బిందాల్, జస్టిస్ మన్మోహన్ ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. చాలా అరుదైన కేసుల్లో మాత్రమే గ్యాగ్ ఆర్డర్ (నిషేధ ఉత్తర్వులు) ఉంటుందని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. మీ వద్ద ఉన్న సమాచారాన్ని ట్రయల్ కోర్టు ముందు ఉంచాలని పిటిషనర్‌కు సూచించింది. ధర్మస్థల ఆలయ ట్రస్టు సభ్యులుగా ఉన్న తమ కుటుంబాన్ని అవమానించేలా సాగుతున్న మీడియా ప్రచారం నిలిపివేయాలని పిటిషనర్ కోరారు. యూట్యూబ్ చానెళ్లలో 8 వేలకు పైగా లింక్‌లు ఉన్నాయని పేర్కొన్నారు.



## స్పోకెన్ ఇంగ్లీష్ తరహాలో స్పోకెన్ తమిళం

చెన్నై, తమిళనాడులో ద్విభాషా విద్యా విధానాన్నే కొనసాగిస్తామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ప్రకటించారు. స్పోకెన్ ఇంగ్లీష్ తరహాలో స్పోకెన్ తమిళంపై ప్రత్యేక దృష్టి సారించనున్నామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన విద్యావిధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న డీఎంకే ప్రభుత్వం.. దానికి ప్రత్యామ్నాయంగా రిటైర్ట్ జడ్జి డి. మురుగేశన్ నాయకత్వంలో 14 మంది సభ్యులతో కూడిన కమిటీతో నూతన విద్యావిధానాన్ని రూపొందించింది. ఆ విద్యావిధానాన్ని శుక్రవారం ఉదయం చెన్నైలో నిర్వహించిన సభలో సీఎం విడుదల చేశారు. ఈ విద్యావిధానంలోని ప్రతిపాదనల మేరకు రాష్ట్రంలో ద్విభాషా విద్యావిధానాన్నే కొనసాగించనున్నట్టు సీఎం స్టాలిన్ ప్రకటించారు. విద్యను మునుపటిలా రాష్ట్ర జాబితాలో చేర్చాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. అలాగే, తమ నూతన విద్యా విధానం ప్రకారం నీట్ పరీక్షలను రద్దు చేయాలని కేంద్రాన్ని కోరతామన్నారు. అదే సమయంలో నీట్ పరీక్షల కోసం శిక్షణ సంస్థలు చేస్తున్న అసత్య ప్రచారాలపై నిషేధం విధించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి తమిళనాట ప్లస్-1 (11వ తరగతి) పబ్లిక్ పరీక్షలను కూడా రద్దు చేస్తున్నట్టు స్టాలిన్ ప్రకటించారు. అలాగే, సీబీఎసఈ, స్వయంప్రతిపత్తి కలిగిన కళాశాలల్లో విపరీతంగా పెంచుతున్న ఫీజులను క్రమబద్ధీకరించడానికి ఓ కమిటీని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఎంజీఆర్, అన్నా, తమిళ విశ్వవిద్యాలయాల్లో పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేయాలని నూతన విద్యావిధానంలో ప్రతిపాదించినట్టు స్టాలిన్ తెలిపారు.

## ఆధారాలు చూపించు, లేదంటే క్షమాపణ చెప్పు

ఒక్కటంటే ఒక్క ఆధారం ఉన్నా బయటపెట్టాలని సవాల్ విసిరారు. కేవలం తన ఢిల్లీ బాస్‌లను మెప్పించడం కోసమే బండి సంజయ్ ఇలాంటి వీధి డ్రామాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ తీరుపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "హెూం శాఖ సహాయ మంత్రిగా ఉన్న వ్యక్తికి ఇంటెలిజెన్స్ పనితీరుపై కనీస అవగాహన అటుంచి, సాధారణ పరిజ్ఞానం కూడా లేదు. ఆయన వ్యాఖ్యలు హద్దులు మీరుతున్నాయి" అని విమర్శించారు. "ఢిల్లీ బాస్‌ల చెప్పులు మోసినంత సులభం కాదు బాధ్యతాయుతమైన మంత్రి పదవిని నిర్వహించడం," అంటూ ఎద్దేవా చేశారు. బండి సంజయ్ చేస్తున్న అసత్య ప్రచారాలు ఆయన స్థాయిని మరింత దిగజార్చుతున్నాయని కేటీఆర్ అభిప్రాయపడ్డారు.



# నైపుణ్యాభివృద్ధి, శిక్షణలే ఉపాధికి బాటలు

## గీతం అప్రెంటిస్ షిప్ అవగాహన కార్యశాలలో స్పష్టీకరించిన ప్రభుత్వ అధికారులు



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : నైపుణ్యాభివృద్ధితో పాటు ఆచరణాత్మక పారిశ్రామిక శిక్షణ ద్వారా మంచి ఉపాధి అవకాశాలను పొందవచ్చని కేంద్ర ప్రభుత్వ అధికారులు స్పష్టీకరించారు. హైదరాబాదు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని కెరీర్ గైడెన్స్ కేంద్రం (సీజీసీ), ఫుడ్ ఇండస్ట్రీ కెపాసిటీ అండ్ స్కిల్ ఇనిషియేటివ్ (ఎఫ్ఐసీఎస్ఐ) సహకారంతో శుక్రవారం ఒకరోజు అప్రెంటిస్ షిప్ అవగాహన కార్యశాలను నిర్వహించాయి. విద్యార్థులకు అప్రెంటిస్ షిప్ అవకాశాలను పరిచయం చేయడంతో పాటు పరిశ్రమ యొక్క డిమాండ్లకు అనుగుణంగా వారిని సన్నద్ధం చేయడం లక్ష్యంగా సాగిన ఈ కార్యశాలలో కేంద్ర ప్రభుత్వంలోని పలు విభాగాల అధికారులు పాల్గొని, తగిన మార్గదర్శనం చేశారు.

తెలంగాణ ప్రాంతీయ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ (ఆర్డీఎస్డీఈ) అధికారి వి.వి. సతీష్ రెడ్డి జాతీయ అప్రెంటిస్ షిప్ శిక్షణా పథకం (ఎన్ఏటీఎస్) గురించి పలు వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమం నిర్మాణాత్మక, ఆచరణాత్మక పారిశ్రామిక శిక్షణ ద్వారా ఉపాధిని పెంచడంపై దృష్టి పెడుతుందని చెప్పారు. ఈ శిక్షణ విద్యా పరిజ్ఞానం, కార్యాలయ అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గిస్తుందని రెడ్డి వివరించారు. తాజా పట్టభద్రులు, డిప్లొమా పూర్తిచేసిన వారిని ఉద్యోగానికి సిద్ధం చేసేలా తగిన నైపుణ్యాలను అందిస్తుందని, స్వయంగా వ్యవస్థాపకులుగా ఎదిగేలా కూడా దోహదపడుతుందని చెప్పారు. ప్రాథమిక, ఉద్యోగ శిక్షణ వంటి రెండు విధాలుగా సాగే ఈ కార్యక్రమంలో ముందస్తు నైపుణ్య శిక్షణ లేని వారితో పాటు నిర్దిష్ట సాధనాలు, యంత్రాలు, పరికరాలను నిర్వహించడంలో నైపుణ్యాన్ని పెంపొందిస్తామన్నారు.

నైపుణ్యం కలిగి శ్రామిక శక్తిని నిర్మించడంలో అప్రెంటిస్ షిప్ పాత్రను వివరించడంతో పాటు, దానికి ఆన్ లైన్ ద్వారా ఎలా దరఖాస్తు చేయాలో మార్గదర్శనం చేసే వీడియోను జాతీయ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ (ఎన్ఎస్డీసీ) సమన్వయకర్త పూనమ్ వర్మ ప్రదర్శించారు. ఫుడ్ ఇండస్ట్రీ కెపాసిటీ అండ్ స్కిల్ ఇనిషియేటివ్ (ఎఫ్ఐసీఎస్ఐ) సీనియర్ మేనేజర్ పుష్పితా రాణా తమ కార్పొరేషన్ చేపడుతున్న పలు కార్యక్రమాలు, కోర్సుల వివరాలను వెల్లడించడంతో పాటు వివిధ అప్రెంటిస్ షిప్ నమూనాలను విడమరచి చెప్పారు. ఆహార రంగంలో ఆహార భద్రత నిర్వహణ వ్యవస్థలు (ఎఫ్ఎస్ఎంఎస్) శిక్షణ అవకాశాలను కూడా చర్చించారు. విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖిలో, కెరీర్ మార్గాలు, పరిశ్రమ అంచనాలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై లోతైన అవగాహనను ఆ అధికారులు కల్పించారు. కెరీర్ గైడెన్స్ సెంటర్ (సీజీసీ) డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రమాకాంత బాల్ స్వాగతోపన్యాసంతో ఆరంభమైన ఈ కార్యక్రమం, లైఫ్ సైన్సెస్ విభాగం (ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ) సమన్వయకర్త డాక్టర్ జి. నిహారిక వందన సమర్పణతో ముగిసింది. సీజీసీ డైరెక్టర్ డాక్టర్ కె. మమతా రెడ్డి, ఫుడ్ సైన్స్ విద్యార్థులు, పలువురు అధ్యాపకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ అధికారి,సిబ్బంది నిర్లక్ష్యం విడాలి

### సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్

కుత్బుల్లాపూర్ ఆగస్టు 8(వాయిస్ టుడే): నిన్న కురిసిన వర్షానికి రింగ్ బస్తి,సిసల బస్తి లో అనేక గృహలో విద్యుత్తు సరఫరా కు అంతరాయము కలిగిందని,నిన్న సాయంత్రమే సమాచారం ఇచ్చినపటికి ఇంత వరకు పట్టించుకోకపోవడం,ప్రజలు స్టేషన్ కు వస్తే వాళ్ళతో అమర్యాదగా మాట్లాడటం,ఇదే విషయాన్నీ ఏఈ తెలియచేస్తే వారితో కూడా సిబ్బంది ప్రసాద్ దురుసుగా మాట్లాడటం వారికీ ప్రజల పట్ల ఉన్న నిర్లక్ష్యం తెలియచేస్తుందని అలాంటి సిబ్బందిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేసారు. మధ్యాహ్నం 12:30 కావస్తున్న ఏఈ కార్యాలయానికి రాకపోవడం,సిబ్బంది ఎవరు ఉన్నారు,ఎవరు లేరు అనేది తెలియకపోవడం గమనార్హం అని, యదా రాజా తథా ప్రజా గా,అధికారి,సిబ్బంది పనిచేస్తున్నారని,ఇప్పటికైనా పనులు సకాలంలో పూర్తి చెయ్యాలని,లేని పక్షంలో ఇక్కడి నుండి వెళ్లిపోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావ్,మండల్ కౌన్సిల్ సభ్యులు బాబు,ఇమామ్,జంబూ రాంరెడ్డి లు పాల్గొన్నారు.



## గాజులరామారంలో పండగ సాయన్న జయంతి వేడుకలు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 8(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ ముదిరాజ్ సంఘం యువజన సంఘం అద్యక్షులు ఉదయ్ గంజి అద్వర్యంలో కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్ దెగ్గర ఘనంగా నిర్వహించడం జరిగింది. డి ఎఫ్ సి ఎస్ చైర్మన్ మన్నె రాజు పాల్గోని, పండగ సాయన్న వర్ధంతిని మరింత ఘనంగా జరుపుతామణి, ఆయన త్యాగాన్ని అందరు గుర్తించాలని అన్నారు. ముదిరాజుల జనబా ప్రకారం మాకు రావాల్సిన హక్కుల కోసం పోరాడతామని తేలిపారు. ఈ సందర్భంగా యువ అధ్యక్షుడు ఉదయ్ గంజి మాట్లాడుతు.. పండగ సాయన్న బహుజనుల కోసం పోరాడిన వ్యక్తి, తెలంగాణ రాబిన్‌హుడ్ అని పిలవబడే ఆయన చరిత్రని పాఠ్యముషాలలో చేర్చాలని, ఆయన జయంతిని మరియూ వర్ధంతి వేడుకలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే పండగ సాయన్న విగ్రహాలనీ కుత్బుల్లాపూర్ నియోజికవర్గంలో ఏర్పాటు చేయాలని అందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డి ఎఫ్ సి ఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చైర్మన్ మన్నె రాజు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రామకృష్ణ , మహిళా అధ్యక్షులు పద్మ అక్క జనుముల వేణు, సీనియర్ జర్నలిస్టు సుగ్రీవుడు కోట సందీప్, మధు సి హెచ్, ఈగ ఆంజనేయులు, గిరి, ఈగ మహేష్, రవి తాటికొండ జన్వాడ నాగరాజు ప్రశాంత్ ప్రసాద్ గంగాధర్ తదితరులు సంఘ నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

## రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు: నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయనిగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండలం మాదారం గ్రామానికి చెందిన టి. స్వప్న గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు ఈ మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని శుక్రవారం క్యాంపు కార్యాలయంలో స్వప్న కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ పాల్గొన్నారు.




## కార్మికుల పక్షాన పోరాడి గెలిచిన సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

పటాన్ చెరు నియోజకవర్గ: పాశమైలారంలోని కిర్బీ పరిశ్రమలో సిఐటియు యూనియన్ అధ్యక్షుడిగా చుక్క రాములు ఎన్నికయ్యారు. కార్మికుల తరపున పోరాడి వేతన సవరణ ఒప్పందం, కనీస వేతనాలు, ఇతర డిమాండ్ల కోసం పనిచేస్తానని ఆయన ప్రకటించారు. కిర్బీ పరిశ్రమలో 578 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఎన్నికల్లో చుక్క రాములు తన ప్రత్యర్థి రాంబాబు యాదవ్‌పై 14 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఇది తనకు నాలుగో గెలుపు అని, కార్మికులు తనపై ఉంచిన నమ్మకానికి ఇది నిదర్శనమని రాములు తెలిపారు.

గతంలో జరిగిన ఐదు ఒప్పందాల కన్నా చాలా మెరుగ్గా పనిచేశాం. కార్మికుల తరపున పోరాడి సాధించిన విజయమిది,అని ఆయన అన్నారు. రాజకీయాలు లేకుండా కార్మిక సంక్షేమమే లక్ష్యం కొన్ని రాజకీయ పార్టీలు కార్మికుల ఐక్యతను చెడగొట్టడానికి ప్రయత్నించాయి. బయట కొట్లాడుకునే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఇక్కడ చేతులు కలిపి స్వార్థ రాజకీయాలు చేశాయి. ఇది నాకు అర్థం కావడం లేదు, అని రాములు పేర్కొన్నారు. డబ్బులిచ్చి కార్మికులను ప్రలోభ ప్రయత్నం చేశారు.కానీ కార్మికుల ఐక్యత ముందు అలాంటి కుట్రలు నిలబడలేకపోయాయి. ఈ విజయం కేవలం నాది కాదు, ఇది కార్మికుల విజయం,అని రాములు అన్నారు. నేను నైతికంగా గెలిచాను, నా ప్రత్యర్థులు ఓడిపోయారు. కార్మికుల తరపున కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి వారి డిమాండ్లు నెరవేరుస్తాను.

### కొత్త ఒప్పందాల కోసం పోరాటం

త్వరలో జరగబోయే వేతన ఒప్పందం కార్మికులకు అనుకూలంగా ఉండేలా పోరాడతామని,అంతేకాకుండా, 110 మంది కార్మికులకు రెండు విడతలుగా వారీగా పర్మినెంట్ చేసిన ఘనత తమ యూనియన్‌దే అని ఆయన అన్నారు. ఇది కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లొ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మల్లేశం, జనరల్ సెక్రటరీ రాజు, సిఐటియు వర్కింగ్ ప్రెసిడెంట్ రాజయ్య,నాగేశ్వర్ రావు, పాండురంగారెడ్డి, అతిమేలి మాణిక్యం,సిఐటియు యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## అందరూ బాగుండాలి, అందులో మనం ఉండాలి.

### పటాన్ చెరు పట్టణంలోని పలు కార్యక్రమాలలో పాల్గొన్న పృథ్వీరాజ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని సాయి గణేష్ కాలనీలో నూతనంగా ప్రారంభించిన జూబిలీ మోటార్ డ్రైవింగ్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని, శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్. అనంతరం వరలక్ష్మి వ్రతం సందర్భంగా పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శ్రీ సంతోషి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మిత్రుడు రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ భక్తులకు అన్నప్రసాదం పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ ఆగస్టు 8(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభ కార్యక్రమాల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.



## జీడిమెట్ల డివిజన్ పరిధిలో అధికారులతో కలిసి పరిశీలించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 8(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి పైప్ లైన్ రోడ్(జీడిమెట్ల) లో నిన్న కురిసిన భారీ వర్షానికి వర్షపు నీరు మరియు డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని చుట్టూ పక్కల ఉన్న అపార్ట్మెంట్స్ వాసులు తెలియజేయడంతో అపార్ట్మెంట్స్ వాసులతో కలిసి పర్యటించి సంబంధిత కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నర్సింహులు ( జిహెచ్ ఎం సి ) అధికారులు మరియు ( హెచ్ఎండబ్ల్యూఎస్ ) వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పరిశీలించి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో ప్రభాకర్ రెడ్డి,రమణ రెడ్డి,మూర్తి,బోస్ బాబు, అనిల్ దేశయ్, నాగేందర్,సరస్వతి,అచ్చుత్ రెడ్డి,నాయుడు,రూపేష్,కౌశిక్, కృష్ణయ్య,సంతోష్,సతీష్ చక్రవర్తి,శ్రవణ్, అర్జున్ ముదిరాజ్,మహేష్,శివ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ బాచుపల్లి ముత్యాలమ్మ దేవి, దుండిగల్ రాజరాజేశ్వరి దేవి, పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానన్నీ అందజేశారు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 8(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలతో కలిసి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాచుపల్లి ముత్యాలమ్మ దేవి బోనాల జాతర, తొట్టెల కార్యక్రమంలో ముఖ్యతిధిగా పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానన్నీ అందజేశారు. దుండిగల్ శ్రీ రాజరాజేశ్వరి దేవి,శ్రీ పోచమ్మ తల్లి బోనాలు,ఫలహారం బండి కార్యక్రమంలో ముఖ్యతిధిగా పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానన్నీ అందజేశారు. జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ముఖ్యతిధిగా పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నసుయ్ మాజీ అధ్యక్షులు కూన రాఘవేందర్ గౌడ్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు ఆహ్వానాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఇంచార్జ్ కూలన్ హనుమంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 8( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం శ్రీ రామ్ నగర్ పరిధిలోని బేకారి గడ్డ వాసులు మధుపతి ప్రభు లింగం కుమార్తె మధుపతి సంగీత రూ. 1,00116/- ల కల్యాణ లక్ష్మి చెక్కును నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి లి అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గఫ్ఫార్, ఖలీమ్, అసిఫ్, అహ్మద్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## సీఎస్‌ను కలిసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు.. ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావును కలిసిన మాజీ మంత్రి హరీష్ రావు తోపాటు ఉప్పల్ ఎమ్మెల్యే బండారు ఉన్నారు.తెలంగాణా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తరఫున, స్వయంగా తన తరఫున రెండు విజ్ఞాపన పత్రాలు సీఎస్ కు మాజీ మంత్రి హరీష్ రావు అందజేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన 665 పేజీల నివేదిక ప్రతులను తమకు అందజేయాల్సిందిగా సీఎస్ రామకృష్ణా రావును ఎమ్మెల్యే హరీష్ రావు కోరారు.ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.



## శ్రీ నల్ల పోచమ్మ, మైసమ్మ తల్లి విగ్రహ మరియు బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి : ఆగష్టు 8(వాయిస్ టుడే): కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ ఇంద్రానగర్ లో శ్రీ నల్ల పోచమ్మ, మైసమ్మ తల్లి విగ్రహ మరియు బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవం వేద మంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆలయాన్ని దర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారి విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా జరగగా, పుణ్యాహవచనం, అభిషేకాలు, హోమాలు, శాంతి పాఠాలతో ఆలయం ఆధ్యాత్మికతతో మార్మోగించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆపదల నుండి ఆదుకునే అమ్మవార్ల అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో విరాజిల్లాలని అన్నారు. గ్రామానికి పునాది బొడ్రాయి అని, పూర్వ కాలం నుండి బొడ్రాయికి ఎంతో ప్రతిష్ట ఉందన్నారు. ఆధ్యాత్మిక భావాలు, దైవ చింతన సమాజంలో శాంతికి దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరు భక్తి భావాలను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, గోవు అరుణా వెంకట్ రెడ్డి దంపతులు, దేవాలయ కమిటీ చైర్మన్ అత్తికారి మల్లేష్, తిరుపతయ్య, రాము, గిరి సాగర్, శేఖర్ రెడ్డి, అర్జున్, రాజు, సురేందర్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా ఎగరాలి...

### కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఎర్రగడ్డ 8 ఆగస్టు( వాయిస్ టుడే ): టిఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.. వారు మాట్లాడుతూ దివంగత మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధి పనులు మరియు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిన సందర్భంగా ప్రజలకు వివరించి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆశయాలను పూర్తిచేయాలని టిఆర్ఎస్ పార్టీను ఓటు వేసి గెలిపిద్దామని ప్రజల ముందు తీసుకెళ్లాలని సూచించలన్నారు.. ఈ కార్యక్రమంలోఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు డి..సంజీవ జనరల్ సెక్రెటరీ మహ్మద్ షరీఫ్ కురేషి..జావీద్. అజీముద్దీన్.. సయ్యద్ రసూల్.. బాలు నర్సింగ్ రావు జ్ఞానేశ్వర్.. శ్రీనివాస్ బద్రుద్దీన్ భుజంగరావు.. శ్రీకాంత్ తరుణ్ ఇతరులు పాల్గొన్నారు..

## నాచారం శ్రావణమాసం వరలక్ష్మి వ్రత పూజలు

### భక్తిశ్రద్ధలతో కాలనీ మహిళా వర మహాలక్ష్మి వ్రతాలు



నాచారం ఆగస్ట్ 08(వాయిస్ టుడే (శ్రావణ):శుక్ర వారం వరలక్ష్మీ వ్రతాలను ప్రజలందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సామూహిక వరలక్ష్మి వ్రతాలు, పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలను స్వీకరించారు. దీంతో నాచారం భవానీ నగర్లో మహిళలు అందరూ పట్టుచీరలతో బంగారు ఆభరణాలతో ముస్తాబై తమ నివాసాల్లో లక్ష్మీదేవిని ప్రత్యేకంగా అలంకరించి, బంగారం డబ్బులు పెట్టి సకల ఐశ్వర్యాలు కలగాలని లక్ష్మీదేవిని ప్రార్థించారు. అనంతరం మహిళలకు వాయినాలు అందజేశారు. కాలనీ మహిళలు వసంత,విజయ,శైలజ, స్మితా ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో లక్ష్మీదేవి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

# కొంపల్లిలో నూతన స్టోర్‌ను ప్రారంభించిన పీఎంజే జ్యువెల్స్



హైదరాబాద్, 08 ఆగస్టు, 2025: హైదరాబాద్‌లోని కొంపల్లిలో దక్షిణ భారతదేశంలో అత్యంత ఆదరణ పొందిన ఆభరణాల బ్రాండ్ అయిన పీఎంజే జ్యువెల్స్ మరో నూతన షోరూమ్‌ను ప్రారంభించింది. ఈ షోరూమ్ ప్రారంభోత్సవానికి పీఎంజే జ్యువెల్స్ చైర్మన్ కుషల్ కుమార్ కంకారీయ, మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ కుమార్ కంకారీయ, సీఈఓ కిరణ్ షిండే ఇతర ప్రముఖులతో కలిసి హాజరయ్యారు. విస్తరణ ప్రణాళికలో భాగం: ఇది పీఎంజే జ్యువెల్స్ విస్తరణ ప్రణాళికలో కీలకమైన అడుగు. హైదరాబాద్‌లో ఇది పీఎంజేకు 8వ షోరూం కాగా, భారత్, అమెరికాలోని స్టోర్‌లను కలిపి చూస్తే ఇది 41వ స్టోర్.

కస్టమర్లకు మరింత దగ్గరగా: కొంపల్లిలోని ఈ నయా షోరూం ద్వారా పీఎంజే జ్యువెల్స్ ఆ ప్రాంతంలోని కస్టమర్లకు మరింత దగ్గరగా వెళ్లాలని నిర్ణయించుకుంది. ఈ షోరూమ్‌లో వివిధ రకాల డిజైన్‌లలో అద్భుతమైన ఆభరణాలు అందుబాటులో ఉంటాయి. ఇందులో సంప్రదాయ, ఆధునిక శైలిలో రూపొందించిన నెక్లెస్‌లు, చెవిపోగులు, గాజులు, ఇతర ఆభరణాలు కస్టమర్లను ఆకట్టుకుంటాయి. కొంపల్లి ప్రాంత ప్రజలకు ఉత్తమ నాణ్యత కలిగిన ఆభరణాలను, పీఎంజేకి చెందిన ప్రత్యేకమైన సేవలను అందిస్తుంది.

వరలక్ష్మీ వ్రతం పర్వదినాన పీఎంజే స్టోర్‌ని ప్రారంభించడం శుభపరిణామం. ఈ సందర్భంగా పీఎంజే కస్టమర్లు ఇక్కడ ఉన్న ప్రత్యేకమైన, చేతితో తయారు చేసిన వివిధ రకాల ఆభరణాలను చూసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ అద్భుతమైన స్టోర్‌ను కొంపల్లి చుట్టుపక్కల కస్టమర్ల అభిరుచులకు తగ్గట్టుగా రూపొందించారు. ఇక్కడ వజ్రాలు, బంగారం, విలువైన రాళ్లతో చేసిన చాలా రకాల డిజైన్‌లు అందుబాటులో ఉన్నాయి. ఎన్నడూ చూడని కొత్త డిజైనర్ నగల సేకరణలు, పెళ్లిళ్లకు సంబంధించిన ఆభరణాలు, అన్ని వేడుకలకు సరిపోయే తేలికైన నగలు కూడా ఇక్కడ ఉన్నాయి. అంతేకాకుండా, సరికొత్త డిజైన్లతో కూడిన వజ్రాల పెళ్లి నగల సేకరణ ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ స్టోర్ ప్రారంభోత్సవం రోజున చాలామంది పీఎంజే కస్టమర్లు వచ్చి సందడి చేశారు. పండుగ వేళ కొత్త డిజైన్‌లను చూసి ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు.

కొంపల్లిలోని పీఎంజే జ్యువెల్స్ స్టోర్‌లో మరో ప్రత్యేక ఆకర్షణ ఏమిటంటే, బ్రాండ్ అంబాసిడర్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో కలిసి రూపొందించిన 'పీఎంజే సూపర్ స్టార్ బ్రాస్‌లెట్'. కొన్నింటినే తయారు చేసి అందుబాటులో ఉంచిన ప్రత్యేకమైన ఆభరణం ఇది. ఈ బ్రాస్‌లెట్‌ని స్త్రీ, పురుషులు ఇద్దరూ ధరించేలా చాలా అందంగా రూపొందించారు. జీవన ప్రయాణంలో ప్రిన్స్ మహేష్ బాబు పడిన కష్టం, ఆయన ధైర్యం, స్టైల్, నిలకడ వంటి అంశాలకు ప్రతీకగా దీన్ని రూపొందించారు. ప్రతి ఒక్కరిలో ఉండే సూపర్ స్టార్ లక్షణాలను గుర్తించి, వాటిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ బ్రాస్‌లెట్‌ను రూపొందించారు. ఇది సొగసు, నాణ్యత, ప్రత్యేక వారసత్వం కలగలిసిన అద్భుతమైన సృష్టి. కొంపల్లి స్టోర్‌లో ఈ ప్రత్యేకమైన బ్రాస్‌లెట్‌ను కూడా వినియోగదారులు కొనుగోలు చేయవచ్చు.

ఈ సందర్భంగా పీఎంజే జ్యువెల్స్ స్టేట్ హెడ్ దీపక్ చౌదరి, క్లస్టర్ మేనేజర్ వి.ఎస్. చక్రవర్తి, కొంపల్లి స్టోర్ హెడ్ విజయ లక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పీఎంజే జ్యువెల్స్ ఎన్నో సంవత్సరాలుగా అందిస్తున్న వ్యక్తిగత ఆతిథ్యాన్ని అనుభూతి చెందడానికి వినియోగదారులకు స్వాగతం పలుకుతున్నాం. కొంపల్లిలోని ఈ స్టోర్, పీఎంజే జ్యువెల్స్ నిర్మించుకున్న గొప్ప వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది. మా నమ్మకమైన కస్టమర్ల ప్రేమ, ఆదరణ వల్లే ఇది సాధ్యమైంది." అని పేర్కొన్నారు. పీఎంజే జ్యువెల్స్‌లో కనిపించే ప్రతి డిజైన్ కూడా భారతీయ స్వర్ణకారుల అద్భుతమైన పనితనం, నైపుణ్యాన్ని చూపిస్తుంది. ఈ కళాకారుల చేతుల్లో తయారైన ప్రతి ఆభరణం ఒక కళాఖండంలా ఉంటుంది. కొంపల్లిలోని నూతన స్టోర్ ప్రారంభోత్సవం పీఎంజే వినియోగదారులకు ఒక పండుగలా అనిపించింది. తమకు ఎంతో నమ్మకమైన బ్రాండ్ అయిన పీఎంజే నయా స్టోర్ ప్రారంభించినందుకు వారు ఎంతో సంతోషించారు. ఈ శుభ సందర్భంలో, స్టోర్‌లో ప్రదర్శనకు ఉంచిన కొత్త డిజైన్‌లను చూసి, వాటిని ధరించి చాలా సంబరపడ్డారు. పీఎంజే డిజైన్లలో ఉన్న నాణ్యత, ప్రత్యేకత వారికి ఎప్పటిలాగే నచ్చాయి. తమ అభిమాన బ్రాండ్ తమకు మరింత చేరువైనందుకు కస్టమర్లు చాలా ఉత్సాహం కనబరిచారు.

# రహమత్‌నగర్‌లో బూత్ కమిటీ సమావేశం ఏర్పాటు: సి ఎన్ రెడ్డి






జూబ్లీహిల్స్ 8 ఆగస్టు( వాయిస్ టుడే): రహమత్ నగర్ హెచ్ ఎఫ్ నగర్ కమిటీ హాల్ లో రహమత్ నగర్ డివిజన్ బూత్ స్థాయి కమిటీ సమావేశం.. ముఖ్య అతిధులుగా హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్,తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకట్ స్వామి ఈ సమావేశంలో పాల్గొన్న కార్పొరేషన్ చైర్మన్ లు మల్రెడ్డి రాంరెడ్డి,ఈరవర్తి అనిల్,రాయల్ నాగేశ్వర రావు ,కార్పొరేటర్ సిఎన్ రెడ్డి , నవీన్ యాదవ్ ,రహమత్ నగర్ డివిజన్ బూత్ లెవెల్ ఇన్చార్జి లు ,ముఖ్య నేతలు మంత్రి పొన్నం ప్రభాకర్. తెలంగాణ ఏర్పడిన తరువాత 10 సంవత్సరాలుగా హైదరాబాద్ లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కారం చేస్తున్నాం.. రహేమాత్ నగర్ డివిజన్లో ఉన్న పెద్ద సమస్య ముస్లింలకు స్మశాన వాటిక కొరకు భూమి సీఎం రేవంత్ రెడ్డి స్థితిలో తీసుకొని పెట్టినామని తెలిపిన మంత్రి.. హై టెన్షన్ వైర్ల కొరకు కూడా చెప్పడం జరిగిందన్నారు.. . జూబ్లీహిల్స్ లు ఏ సమస్య ఉన్న పరిష్కారం చేస్తున్నాం. భూమిలో కేటాయిస్తామని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు..ఎన్నిసార్లు ఎమ్మెల్యే లకు,కలెక్టర్ కి అప్లికేషన్ ఇచ్చారు..ప్రజా పాలన ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం..

### ఒక హైదరాబాద్‌లోని 15 నియోజకవర్గాల్లో 55 వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చాం

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 6 వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చాం.. 15 వేల మంది పేర్లు కొత్తగా రేషన్ కార్డులో చేర్చాం..గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేస్తే కనీసం తినే పరిస్థితి ఉండేది కాదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం..కొత్త రేషన్ కార్డులు..సన్న బియ్యం మనందరికీ ఎంతగానో ఉపయోగపడుతుంది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం..గ్రామాల్లో వ్యవసాయ అనుబంధ పథకాలు అందిస్తున్నాం.. రైతు భరోసా,రైతు రుణమాఫీ అందిస్తున్నాం. అని తెలిపారు.గత ప్రభుత్వం జూబ్లీహిల్స్ ఉపాధి ఉంటే .. కొల్లూరు లో ఇల్లు నిర్మించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది..ఉపాధి ఉన్న వద్దే ఇల్లు నిర్మించడానికి పాలసీ తీసుకుంటున్నామన్నారు.హాస్టల్ లో నాణ్యమైన ఆహారం అందించడానికి 40 శాతం మెస్ చార్జీలు పెంచామన్నారు.ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం..గత 10 సంవత్సరాల్లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో ఎమ్మెల్యే రోడ్డు ప్రమాదంలో చనిపోతే.. అక్కడ కూడా కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి చూసి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించారు..శ్రీ గణేష్ ఎమ్మెల్యే గా గెలిచారు..జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం అవుతుంది..జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తుంది..అభ్యర్థి తో సంబంధం లేకుండా జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తారు. గత ప్రభుత్వంలో జూబ్లీహిల్స్ లో ఎన్నో సమస్యలు ఉన్న పట్టించుకోలేదు.. నాళాలు ఇబ్బందులు ,కొత్త రేషన్ కార్డులు లేవు ,వాటర్ సమస్య ఉండేది. కృష్ణ ,గోదావరి నీరు ను కాంగ్రెస్ పార్టీ తెచ్చింది తప్ప..గత ప్రభుత్వం ఏం చేయలేదు. హైదరాబాద్ అభివృద్ధి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే..వీధి దీపాలు , శానిటేషన్,మంచినీరు ఏ ఇబ్బంది లేకుండా అన్ని జాగ్రతలు తీసుకోనున్నారు..జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం ఎవరి బూత్ లో వాళ్లు.. ఎవరి వార్డుల్లో వార్ కష్టపడాలి ప్రభుత్వ పథకాలు తీసుకెళ్లాలి... కాంగ్రెస్ సీనియర్ లీడర్ నవీన్ యాదవ్ యూసుఫ్ గూడా మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్.. ఇతర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భవిష్య నిధి సంస్థ తమ వంతు పెన్షన్‌ను చెల్లించాలి

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు

సికింద్రాబాద్, ఆగస్టు 08 ( వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ గ్రామీణ బ్యాంకు లలో 2022 సంవత్సరం నుండి రిటైర్ అయిన ఉద్యోగులకి భవిష్య నిధి సంస్థ తమ వంతు పెన్షన్ చెల్లించడం లేదని, పలుమార్లు భవిష్య నిధి సంస్థ లకు విజ్ఞాపనలు అందించిన ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి. రాజారావు ప్రధాన కార్యదర్శి వివెంకటరెడ్డి లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడారు. సమాన పనికి సమాన వేతనం ప్రాతిపదికన గ్రామీణ బ్యాంకుల ఉద్యోగులకు బ్యాంకింగ్ పెన్షన్ 1993 ని అమలు చేయాలని సుప్రీంకోర్టు 2018 లో కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈ తీర్పు వలన 1995 ఈపిఎస్ చట్టం కి గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు అర్హులు అన్నారు. ఉద్యోగుల భవిష్య నిధి నుండి గ్రామీణ బ్యాంకులకు రాయితీలు కల్పిస్తూ ఉద్యోగుల పెన్షన్ నిధులను ఆయా గ్రామీణ బ్యాంకులకు నిర్వహించుకునే సదుపాయం కేంద్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. భవిష్య నిది సంస్థ వద్ద ఉన్న పెన్షన్ నిధులను కూడా ఆయా గ్రామీణ బ్యాంకులకు బదిలీ చేయాలని ప్రభుత్వం భవిష్య నిధి సంస్థను ఆదేశించిందన్నారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఈ పెన్షన్ మొత్తం నిధులను బ్యాంకులకు బదిలీ చేయకుండా 2021 వరకు రిటైర్ అయిన ఉద్యోగులకు భవిష్య నిధి సంస్థ వారే పెన్షన్ చెల్లిస్తున్నారని, బ్యాంకు యాజమాన్యం ఈ పెన్షన్ మొత్తాన్ని బ్యాంకింగ్ పెన్షన్ ను మినహాయించి మిగిలిన పెన్షన్ ఉద్యోగులకు చెల్లిస్తున్నాయన్నారు. 2022 సంవత్సరం నుండి రిటైర్ అయిన తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉద్యోగులకు భవిష్యనిధి సంస్థ పెన్షన్ చెల్లించడం లేదన్నారు. కానీ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మాత్రం భవిష్య నిధి సంస్థ ఉద్యోగులకు ఇవ్వవలసిన పెన్షన్ను ఇచ్చినట్లు భావించి బ్యాంకింగ్ పెన్షన్ నుండి భవిష్య నిధి పెన్షన్ ను మినహాయించి మిగిలిన పెన్షన్ ను మాత్రమే విడుదల చేస్తున్నాయన్నారు. అందువల్ల ఉద్యోగులకు భవిష్యనిధి సంస్థ నుండి రావాల్సిన పెన్షన్ రావడంలేదని మరోవైపు బ్యాంక్ యాజమాన్యం ఈ మొత్తాన్ని తమ పెన్షన్ నుండి తగ్గించడంతో తీవ్ర ఆవేదనతో బర్కత్పురాలోని భవిష్య నిధి ప్రాంతీయ కార్యాలయం, బేగంపేటలోని కేంద్ర భవిష్య నిధి జోనల్ కార్యాలయం కమిషనర్లకు పలుమార్లు సమస్యను పరిష్కరించాలని విజ్ఞాపనలు సమర్పించామన్నారు. తక్షణమే తమ సమస్యను పరిష్కరించాలని పక్షంలో ఆగస్టు 18 న బేగంపేటలోని భవిష్య నిధి జోనల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు.




## స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక....

సికింద్రాబాద్, ఆగస్టు 08 ( వాయిస్ టుడే ప్రతినిధి): స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. ఈ మేర కు నల్లకుంటలోని రాష్ట్ర కార్యాలయంలో స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రాజేంద్ర బాబు, ఎంవి నర్సింగరావు హాజరయ్యారు. ఎన్నికల అధికారి ఎస్ అబ్రహం నేతృత్వంలో 2025- 28 సంవత్సరం కు హైదరాబాద్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎంఏ రహమాన్ షా, సహా అధ్యక్షులు కే సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఏ సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు అంజయ్య, ఆనంద్ గౌడ్, శ్యాముల్, బాబురావు, కార్యదర్శులు జయరాం రెడ్డి, సిహెచ్ మల్లేశం, డి రాజు, వెంకటేశ్వర రావు, ఎస్ లక్ష్మి ఎన్నికయ్యారు.



## వర్షాలకు కూలిన ఇల్లు.. తప్పిన ప్రమాదం

సికింద్రాబాద్,ఆగస్టు 08 (వాయిస్ టుడే ప్రతినిధి): రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి ముషీరాబాద్ రాంనగర్లో ఓ ఇల్లు పై కప్పు పూర్తిగా కూలిపోయింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. ఇంటి లోపల ఉన్న సామాను పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ఇంటి యజమాని చుక్క కృష్ణ అడిగ్మెంట్ డివిజన్ రామాలయం వీధిలో కొడుకు చుక్క శీను తో కలిసి నివాసం ఉంటున్నారు. కురిసిన భారీ వర్షానికి తనకు ఉన్న ఒకే ఒక్క నివాసం కూలిపోవడంతో ఎక్కడికి వెళ్లాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

## పొలిటికల్ ఫ్రంట్ కార్యాలయంలో ఘనంగా మండల డే



సికింద్రాబాద్, ఆగస్టు 08 ( వాయిస్ టుడే ప్రతినిధి): బీహార్ మాజీ ముఖ్యమంత్రి, బీసీ రిజర్వేషన్ల పితామహుడు బిపి మండల్ డే ను పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం చిక్కడపల్లిలోని కార్యాలయంలో రాష్ట్ర నాయకులు సమావేశం ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా బిపి మండల్, పండుగ సాయన్న లకు చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. అందరం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ 40 ప్రతి పాదనలతో మండల్ కమీషన్ సమర్పించిన తర్వాత 1990 ఆగస్టు 7న కమీషన్ సిఫార్సులలో భాగంగా బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు పార్లమెంట్లో ఆమోదం పొందిన రోజు అని అందుకే ఆగస్టు 7 ను మండల్ డేగా దేశంలో ఓబీసీలు అందరు జరుపుకుంటారని తెలిపారు. దొరలు భూస్వాములు దేశ్ముఖ్ ల దౌర్జన్యాలు, అత్యాచారాలు, వెట్టిచాకిరి కి వ్యతిరేకంగా విరోచితం గా పండుగ సాయన్న పోరాడారని గుర్తు చేశారు. దోపిడి దారుల సంపదను కొల్లగొట్టి పేదలకు పంచిపెట్టిన ఘనత పండుగ సాయన్నకు దక్కుతుందన్నారు. పండుగ సాయన్న స్ఫూర్తితో బీసీలంతా ఏకమై బీసీ ముఖ్యమంత్రి అయ్యేవరకు పోరాడతా మన్నారు. కేంద్ర ప్రభుత్వం జరపబోయే జనగణనలో కులగణన చేసి ఓబీసీలకు విద్యా, ఉద్యోగ, చట్ట సభల్లో 56 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అయిలి వెంకన్న గౌడ్, యెలికట్టే విజయకుమార్ గౌడ్, ఎస్ దుర్గయ్య గౌడ్, అంబాల నారాయణ గౌడ్, బైరు శేఖర్, బడే సాబ్, సింగం నాగేశ్వర్ గౌడ్, పోతగాని ఐలన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బండారు దత్తాత్రేయకు ఆహ్వానం

సికింద్రాబాద్, ఆగస్టు 08 (వాయిస్ టుడే ప్రతినిధి): భాగ్యనగర్ లో సెప్టెంబర్ 6 న జరిగే సామూహిక గణేష్ నిమజ్జనం లో పాల్గొనాలని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ను భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కలిసి ఆహ్వానించారు. ఈ మేరకు శుక్రవారం రోజు రాంనగర్ లోని ఆయన నివాసంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కి కొత్తగా ఎన్నికైన సభ్యులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ వైస్ ప్రెసిడెంట్ కరోడిమల్ అగర్వాల్, సెక్రెటరీ ఆలె భాస్కర్, బద్దం మహిపాల్ రెడ్డి, నాయిని బుచ్చి రెడ్డి, జి. ఆనంద్ గౌడ్, వైకుంటం, శ్రీరామ్ వ్యాస్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# మూసీ పరివాహక ప్రాంతంలో కాజ్ వేలు,వాగులు, బ్రిడ్జిల రాకపోకలపై అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచనలు

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- మూసీ పరివాహక ప్రాంతంలో కాజ్ వేలు, వాగులు, బ్రిడ్జిల రాకపోకలపై అప్రమత్తంగా ఉంటూ, డైవర్షన్ ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని , వరద ఉధృతి ఉన్నప్పుడు ఎవరినీ అనుమతించవద్దని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజు బీబీనగర్ పోచంపల్లి మధ్యలో ఉన్న రుద్రవెల్లి వద్ద మూసి కాలువ వద్ద వరద ఉధృతిని పరిశీలించడం జరిగింది. నిన్న కురిసిన భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి నష్టం జరగకుండా ఉండేందుకు జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా అధికారులను అప్రమత్త చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఎలాంటి నష్టం జరగలేదని వర్షాలు ఆగిపోయేంతవరకు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.

హిమాయత్ సాగర్ లో నీటిని విడుదల చేసిన నేపథ్యంలోహైదరాబాద్ జిల్లాలో కురిసిన భారీ వర్షానికి మూసి వరద ప్రవాహం ఎక్కువ గా ఉందని నిన్న రాత్రి రోడ్డు పై నుండి వరద ప్రవాహం ఎక్కువ గా ఉండటంతో రోడ్డు ను కూడా మూసివేశారని అన్నారు. రెవెన్యూ,పోలీస్ యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉంటూ ఓవర్ ఫ్లో అవుతున్న చెరువులు వాగుల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. వాగులు వంకలు దాటనియ్యరాదని, ప్రవహిస్తున్న వరదనీటిలో వెళ్లకుండా చూస్తున్నారని తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. వరద ప్రవాహం ఎక్కువ గా ఉన్నపుడు రోడ్డు దాటడం లాంటివి చేసి ప్రమాదాలు తెచ్చుకోకూడదు అని తెలిపారు. ఇంకా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా రెవెన్యూ యంత్రంగా మొత్తంకూడా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. మూసీ నది నుండి ప్లాస్టిక్ సీసాలు, ప్లాస్టిక్ సంచులు వ్యర్థాలు తూముల వద్ద అడ్డుగా వచ్చాయని వాటిని వెంటనే క్లియర్ చేయాలని అధికారులను కోరారు. మనం ఎంత ప్లాస్టిక్ వ్యర్థాలు ఉపయోగిస్తున్నామో తెలుస్తుందని అన్నారు. గ్రామపంచాయతీలలో శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసాలు ఉండొద్దని అన్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా ప్రజలు కాచి చల్లార్చిన వాటర్ నే త్రాగాలన్నారు. గ్రామపంచాయతీ అధికారులు గ్రామాలపై నిరంతరం దృష్టి పెట్టి దోమలు ప్రబలకుండా వర్షపు నీరు నిలిచిన చోట ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. మూగజీవాలకు కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు.



అనంతరం పోచంపల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి రెవెన్యూ సదస్సులో ఎన్ని దరఖాస్తులు వచ్చాయోపరిశీలించారు.ఇప్పటివరకు ఎన్ని ఫైల్స్ క్లియర్ చేశారని, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయో పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వేగంగా క్లియర్ చేయాలని తహసీల్దార్ ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## నాచారం అన్నపూర్ణ కాలనీలో శ్రావణమాసం వరలక్ష్మి వ్రత పూజలు

### భక్తిశ్రద్ధలతో కాలనీ మహిళా వర మహాలక్ష్మి వ్రతాలు

నాచారం ఆగస్ట్ 08(వాయిస్ టుడే శ్రావణ):శుక్ర వారం వరలక్ష్మీ వ్రతాలను ప్రజలందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సామూహిక వరలక్ష్మి వ్రతాలు, పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలను స్వీకరించారు. దీంతో నాచారం అన్నపూర్ణ కాలనీ మహిళలు అందరూ పట్టుచీరలతో బంగారు ఆభరణాలతో ముస్తాబై తమ నివాసాల్లో లక్ష్మీదేవిని ప్రత్యేకంగా అలంకరించి, బంగారం డబ్బులు పెట్టి సకల ఐశ్వర్యాలు కలగాలని లక్ష్మీదేవిని ప్రార్థించారు. అనంతరం మహిళలకు వాయినాలు అందజేశారు. కాలనీ మహిళలు కాంచన, నవ్య ,బాలమని, ఉష,రమ ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో లక్ష్మీదేవి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.



## నాచారం శ్రీ మహాకాళేశ్వర సహిత మహంకాళి దేవాలయంలో చోరికి యత్నం



నాచారం ఆగస్ట్ 08(వాయిస్ టుడే):నాచారం పోలీస్ స్టేషన్ పరిధి లోని శ్రీ మహాకాళేశ్వర సహిత మహంకాళి దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తి చోరికి యత్నం. దేవాలయంలోనికి చొరబడి హుండీ చోరీ కి ప్రయత్నం చేసిన దుండగుడు.హుండీ ఓపెన్ కాకపోవడంతో పక్కన ఉన్న పూజ సామాగ్రి షాపులో నగదు చోరీ చేసిన దొంగ.కేసు నమోదు చేసి సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## కాకతీయ నగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో ధర్మరాజు ఘన విజయం



సికింద్రాబాద్, ఆగస్టు 08 (వాయిస్ టుడే ప్రతినిధి): హబ్సిగూడ లోని కాకతీయ నగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కి సంబంధించి నిర్వహించిన ఎన్నికల్లో ధర్మరాజు ఘన విజయం సాధించారు. నూతన అధ్యక్షుడిగా బి ధర్మరాజు ఎన్నిక కాగా, వైస్ ప్రెసిడెంట్ గా బి. ఎన్ మోహన్, సెక్రటరీగా సి. శంకర్ రావు, ట్రెజరర్ గా ఏ. ఇంద్ర వర్మ, మెంబర్లుగా డి. రమాదేవి, భారతి దేవకుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హబ్సి గూడలోని కాకతీయ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాకతీయ నగర్ లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కాకతీయ నగర్ హౌసింగ్ సొసైటీ కృషి చేస్తుందన్నారు.



## ఘనంగా బీరెల్లి రజిని కుమార్ జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, ఆగస్టు 08 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో టి ఎన్ ఎం వి ఎస్ హైదరాబాద్ జిల్లా ఇంచార్జి బీరెల్లి రజనీ కుమార్ జన్మదిన వేడుకలను రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద నేత ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి రజినీ కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో దాదాపు 200 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ నేత మాట్లాడుతూ యువ నాయకుడిగా విద్యార్థి సంఘ మిత్రుడిగా సమాజం పట్ల అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్న రజిని కుమార్ భవిష్యత్తులో మరిన్ని జన్మదిన వేడుకలను జరుపుకోవాలని భవిష్యత్తులో ఉన్నత పదవులను అలంకరించాలని మనసారా ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గం వినోద్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి రామ టెంకి శివ కార్తీక్, సాయిని సాయి కుమార్ రాజుకుమార్ రజిని యువసేన నాయకులు రాజబాబు శివ నవీన్ సునీల్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 9 ఆగష్టు 2025



హైదరాబాద్ సచివాలయంలో రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి భువనగిరి నూతన బస్టాండ్ నిర్మాణం,నియోజకవర్గంలోని పలు గ్రామాలకు నూతన బస్సు సర్వీసులను ప్రారంభించాలని కోరగా అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు.

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):-



## ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో నూతన ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు పరిశీలించారు. శుక్రవారం రోజు బీబీనగర్ నిర్మాణంలో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ ను పరిశీలించారు. బిల్డింగ్ లో ఉన్న రూమ్ ల లో ఇంకా పెండింగ్ లో ఏం పనులు ఉన్నాయి అని పరిశీలించారు. బిల్డింగ్ ముందు ప్లేస్ లో లెవల్ చేసి ,కొత్త గేటు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. మిగిలిన పనులు త్వరగా పూర్తిచేసి వారం రోజుల్లోగా ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సదరు కాంట్రాక్టర్ ని ఆదేశించారు.అనంతరం బీబీనగర్ మండలం కేంద్రంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించి డాక్టర్, సిబ్బంది ఎంత మంది విధులకు హాజరు అయ్యారా పరిశీలించారు. ఈరోజు ఓపికి ఎంత మంది పేషెంట్లు వచ్చారని అని వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.గత నెల లో ఎన్ని నార్మల్ డెలివరీ అయ్యాయని , ఇంకా ఎన్ని ఈ డి డి లు ఉన్నాయి అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి లో నార్మల్ డెలివరీ ల సంఖ్య పెరగాలని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల మీద నమ్మకం కలిగేలా వైద్యం చేయాలన్నారు. మందుల స్టాక్ ను పరిశీలించారు. అన్ని మందులను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అనంతరం బీబీనగర్ మండలం రహీంఖాన్ గూడ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని జిల్లా కలెక్టర్ పరిశీలించడం జరిగింది.గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని,ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు జరుగుతున్నాయ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇప్పటివరకు జరిగిన నిర్మాణ పనులుకు డబ్బులు పడ్డాయా లేదా, ఏమి అయినా పెండింగ్ ఉన్నాయా అని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలు అయిన లక్ష్మమ్మ ఇంటి పనులు పరిశీలించడం జరిగింది. మేస్త్రీకి ఇంటి నిర్మాణానికి ఎంత డబ్బులు తీసుకుంటున్నాడని అడగడం జరిగింది. స్కేర్ ఫీట్ కి 300 రూపాయల కంటే ఎక్కువ ఇవ్వవద్దని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఇటుక,సిమెంట్ తక్కువ ధరకే ఇవ్వాలని ఎంపీడీఓ, ఎం ఆర్ ఓ లు షాప్ యజమానులతో మాట్లాడి ధర నిర్ణయించారు అని చెప్పారు. ఇంటి నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని లక్ష్మమ్మకి సూచించారు. డబ్బులు విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## పీర్జాదిగూడలో స్పోర్ట్స్ హబ్ ప్రారంభోత్సవం

వాయిస్ టుడే న్యూస్, ఆగస్టు 08 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో క్రికెట్, ఫుట్బాల్, పికిల్‌బాల్, ఈవెంట్స్ సౌకర్యాలతో కూడిన ఆధునిక టర్ఫ్ %ల% ట్రీట్ స్పోర్ట్స్ హబ్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొల్తూరి మహేష్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏదవల్లి రఘువర్ధన్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, నాయకులు జావేద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభు, కిరణ్ గౌడ్, కిరణ్ నాయక్, మీసాల కృష్ణ, అంజి తదితరులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రముఖ అతిథులు క్రీడల ప్రాధాన్యత, యువతలో స్పోర్ట్స్ స్పిరిట్ పెంపుదలకు ఈ హబ్ ఉపయుక్తమని తెలిపారు.





## పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### రానున్న రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలు

హనుమకొండ, వాయిస్ టుడే: పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. దీనిలో భాగంగా డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్, ప్రమోద హాస్పిటల్ మరియు ఇంటిగ్రో హాస్పిటల్ వారు పాలుపంచుకొని వారి యొక్క వైద్య సదుపాయాలు ఉచితంగా అందించారు. పటేల్ యూత్ ఫోర్స్ ఫౌండర్ కొత్త లక్ష్మణ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు తోట పవన్, ప్రేమ్ పటేల్, ప్రణవ్ పటేల్ మరియు వరంగల్ జిల్లా పటేల్ యూత్ అధ్యక్షులు కనుకుంట్ల రవికుమార్ పటేల్ లు తమ విలువైన సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పటేల్ యూత్ ఫోర్స్ స్థాపించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు యువతలో చైతన్యం తీసుకువస్తున్న కొత్త లక్ష్మణ్ పటేల్ ను అభినందించారు. రానున్న రోజుల్లో పటేల్ యూత్ ఫోర్స్ వ్యవస్థాపకులు కొత్త లక్ష్మణ్ పటేల్ ను ఆదర్శంగా తీసుకొని పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో మంచి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం చరణ్, మంతెన అజయ్ కుమార్, విజయ్, అరవింద్ మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



## మనిష్ యాదవ్ సాధించిన విజయం యువతకు స్ఫూర్తిదాయకం

### మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ....

సికింద్రాబాద్, ఆగస్టు 08 (వాయిస్ టుడే ప్రతినిధి): పర్వతారోహకుడు మాస్టర్ ఏ మనీష్ యాదవ్ సాధించిన విజయం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఈ మేరకు ప్రపంచంలోనే ఎత్తైన కిలిమంజారో పర్వతం టాంజానియా ( ప్రపంచంలోని ఎత్తైన స్వేచ్ఛా స్టాండింగ్ పర్వతం) నుండి 5895 మీటర్ల ఎత్తున్న ఉహురు శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించిన యువ పర్వతారోహకుడు మాస్టర్ ఎ. మనీష్ యాదవ్ ను శుక్రవారం హైదరాబాద్ లోని తన నివాసంలో బండారు దత్తాత్రేయ సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంత ఎత్తులో ఉన్నా కలలు కనడం సాధ్యమేనని గుర్తు చేస్తూ, తన ప్రయాణంలో మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, మరిన్ని అద్భుతమైన మైలురాళ్లను సాధించాలని ప్రోత్సహించారు.



## చెంగిచర్లలో "త్రిధ కిచెన్" ఓపెనింగ్

వాయిస్ టుడే న్యూస్, ఆగస్టు 08 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్లలో నూతనంగా ఏర్పాటు చేసిన "త్రిధ కిచెన్" ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి,సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏదవల్లి రఘువర్ధన్ రెడ్డి, జావీద్ ఖాన్, మీసాల కృష్ణ, యూత్ అధ్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు."త్రిధ కిచెన్" ప్రారంభం స్థానికులకు నాణ్యమైన మరియు రుచికరమైన ఆహారం అందించడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

# కాసులిచ్చుకో అక్రమ కట్టడాలు కట్టుకో!



**కనబడటం లేదా కమిషనర్ సార్..?**

**పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో పెట్రేగిపోతున్న అక్రమ షెడ్లు బఫర్ జోన్ల నిర్మాణాలు.**

**నోటీసులు ఇచ్చిమనే అంటూ నిర్మాణాలు పూర్తి చేయిస్తున్నారు.**

**వీరికి అండగా టౌన్ ప్లానింగ్ అధికారులేనా..?**

**చర్యలు తీసుకుంటారా లేదా కమిషనర్ సారు..?**



వాయిస్ టుడే న్యూస్, ఆగస్టు 09 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పర్వతాపూర్ 5వ డివిజన్ మెయిన్ రోడ్డులో గల హెూక్ మైండ్ ప్లే స్కూల్ బిల్డింగ్ పై అక్రమ షెడ్డు నిర్మించి నేటికీ 45 రోజులు కావస్తున్న కూడా అక్రమ షెడ్ పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా మొద్దు నిద్రలో టౌన్ ప్లానింగ్ విభాగం, స్పెషల్ ఆఫీసర్, దానికి తోడు మన స్వచ్ఛ పీర్జాదిగూడ అని చెప్పుకునే అవార్డు గ్రహీత కమిషనర్ సారు..? నోటీసులు ఇచ్చామని చెబుతున్న అధికారులు, ఇచ్చాక కూడా కమిషనర్ సారు.. ఎందుకు కాలయాపన చేస్తున్నారో మరి..? పెద్ద ఎత్తున ఏమైనా ముడుపులు ముట్టాయా..? లేక రాజకీయ నాయకులు ఒత్తిడికి భయపడుతున్నారా..? అలాగే18వ డివిజన్ లో కూడా 80 గజాల స్థలం బఫర్ జోన్ లో ఎక్స్ట్రా ఫ్లోర్ దర్జాగా కట్టుకున్న కూడా చర్యలు శూన్యం. కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడని అధికారులు ఇలా చెప్పుకుంటూ పోతే ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి పీర్జాదిగూడ ఖజానాను దండుకుంటున్నారని పెద్ద ఎత్తున వార్తలు వినిపిస్తున్నాయి. పేరుకు నోటీసులు ఇచ్చామంటూనే చైన్ మెన్లు దగ్గరుండి నిర్మాణాలు పూర్తి చేయిస్తున్నారే తప్ప చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. ఇంత తతంగం నడుస్తున్న కూడా రోజు అక్రమ షెడ్లపై ఎన్నో వార్తలు వస్తున్నా కూడా మన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛ అవార్డు గ్రహీత కమిషనర్ సారు..అక్రమ షెడ్ల నిర్మాణదారుల పై రోజురోజుకు ప్రేమ కురిపిస్తునే ఉన్నారు. అక్రమ నిర్మాణదారులు బరితెగిస్తూ అక్రమ కట్టడాలు కట్టుకుంటున్న కూడా నాకేమీ సంబంధం లేనట్టుగా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న కమిషనర్ సారును చూస్తే చాలా విడ్డూరంగా ఉంది. ఏది ఏమైనా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కి అక్రమ షెడ్ల వల్ల భారీగా కోట్ల రూపాయల ఆదాయం రోజురోజుకి కోల్పోతుంది. అక్రమ నిర్మాణ దారుల షెడ్లపై చర్యలు తీసుకోలేని ఇలాంటి కాసులకు కక్కుర్తి పడే అధికారులు ఉన్నంతవరకు కార్పొరేషన్ బాగుపడే దుస్థితి కనబడలేదని స్థానిక ప్రజలు అంటున్నారు. ఇకనైనా కమిషనర్ సారు అక్రమ షెడ్లపై సీరియస్ గా చర్యలు తీసుకుంటారా లేదా..? వేచి చూడాలి మరి..?





## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతం

జమ్మికుంట ఆగస్టు 8 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రి నగర్ లో రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనములతో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించడం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు డింగిరి హరికృష్ణ ఆచార్యులు, వేణుగోపాల ఆచార్యులు వరలక్ష్మి అమ్మవారి అష్టోత్తర పూజలు కుంకుమ పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మక్కా జితేందర్ గుప్తా, పుల్లూరి ప్రభాకర్ రావు, జిగురు సదానందం, అంతం రాజిరెడ్డి, పుల్లూరి శ్రీనివాస్, ఎదులాపురం వెంకటేష్, మరియు ఆండోల్ గోష్టి మహిళా సభ్యులు భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.



## బిఆర్ఎస్, బిజెపి నాయకుల వైఖరి శవాలపై పేలాలు ఏరుకున్నట్టున్నది

**మా ప్రభుత్వం పేదల పక్షపాతి, ఎవ్వరికీ ఇబ్బందులు కలుగనీయం**

**కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన డ్యామ్ సేఫ్టీ ఆక్ట్ ఎ 2021 ప్రకారం నోటీసులు జారీ చేశారు**

**కాలనీ వాసులకు భరోసా కల్పించిన సుడా చైర్మన్**

కరీంనగర్,ఆగస్టు 08(వాయిస్ టుడే): మానేర్ డ్యామ్ కట్ట దగ్గర్లోని హస్నాపురం కాలనీ మరియు బతుకమ్మ కాలనీ ప్రాంతాలను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సందర్శించి వాస్తవాలను వారికి తెలియజేసి వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రాజెక్టుల భద్రతకు సంబంధించి నిబంధనలు ఉన్నప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2021 సంవత్సరంలో డ్యామ్ సేఫ్టీ ఆక్ట్ తీసుకురావడం వల్ల నిబంధనలు కఠినతరం చేశారని దానిలో భాగంగానే సెంట్రల్ వాటర్ కమిషన్ డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్ ఏర్పాటు చేసి వారి ద్వారా పరిశీలన చేపించి 200 మీటర్ల లోపల నిర్మాణం చేసుకున్న వారికి ఇరిగేషన్ అధికారుల ద్వారా నోటీసులు జారీ చేయడం జరిగిందని ఇదేదో రాష్ట్ర ప్రభుత్వం కావాలని చేసినట్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్న బిఆర్ఎస్,బిజెపి నాయకుల వైఖరి శవాల మీద పేలాలు ఏరుకున్నట్టున్నదని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. అన్నీ తెలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హైడ్రా,కాడ్రా అని బుల్డోజర్లు ఆపుతామని ఏదో జరిగిపోతున్నట్టు మాట్లాడుతున్నాడని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. భూసేకరణ జరిగిన క్రమంలో ఆయా సర్వే నంబర్లలో మిగిలిన కొంత భూమికి ఎన్వోసి తీసుకొని భూసేకరణ జరిగిన భూమిని కూడా అమ్ముకున్న వారిని బయటకు లాగుతామని దానికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహకరించాలని నరేందర్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఎక్కడా అన్యాయం జరుగదని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలాగా డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మోసం చేసినట్టు కాదనీ నియోజకవర్గానికి ఏడాదికి 3500 ఇండ్లిచ్చి పేదలను ఆదుకొనే ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఎండి తాజ్,శ్రవణ్ నాయక్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కొట్టె ప్రభాకర్, స్థానికులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కుటుంబ వ్యవస్థ నే భారత్ బలం-

**నాగమల్ల సురేష్, ఏబీజీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



కరీంనగర్,ఆగస్టు 08(వాయిస్ టుడే): ప్రపంచంలో భారత్ బలీయ శక్తిగా ఎదుగటానికి ముఖ్య కారణం కుటుంబ వ్యవస్థ అని ఏబీజీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగమల్ల సురేష్ తెలిపారు. స్థానిక మార్కెట్ రోడ్ లోని వెంకటేశ్వర మందిరంలో ఏబీజీపీ ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ కారిక్రమం నిర్వహించడం జరిగింది. నేటి యువత కలిసి ఉంటే నిలబడుతాం,నిలబడితే గెలిచేస్తాం అనే దృక్పదంతో ముందుకు సాగాలని, పాశ్చాత్య దృక్పదాలకు దూరంగా ఉండాలని తెలిపారు. మన నిత్యజీవితంలో వ్యక్తులు తమ తమ ప్రయోజనాలకే పరిమితమై, సామాజిక సంబంధాలు సడలిపోతున్న ఈ కాలంలో శ్రావణ పౌర్ణమి మన ధర్మం, సంస్కృతి, సంప్రదాయాల ప్రాధాన్యాన్ని గుర్తుచేసే పవిత్రమైన రోజు. విదేశీ దాడులు, ఆత్మవిస్మృతి కారణంగా శతాబ్దాల పాటు మనం అస్తిత్వ పోరాటం సాగించాము. ఈ క్రమంలో సామాజిక %

## నవవధువు రోడ్డు ప్రమాదంలో మృతి



తిమ్మాపూర్, ఆగస్టు 08(వాయిస్ టుడే): తిమ్మాపూర్ మండల కేంద్రంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కరీంనగర్ పట్టణానికి చెందిన ముద్దసాని సుజాత దుర్మరణం చెందింది. మృతురాలి తండ్రి ఇచ్చిన పిర్యాదు మేరకు తిమ్మాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ పట్టణానికి చెందిన ముద్దసాని సుజాత మండల కేంద్రంలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాసి భర్తతో కలిసి ద్విచక్ర వాహనంపైన తిరిగి వస్తుండగా వెనుకవైపు నుండి వచ్చిన లారి బలంగా గుద్దటంతో సుజాత అక్కడిక్కడే మృతి చెందిందని, తీవ్ర గాయాలు అయిన మృతురాలి భర్తను హాస్పిటల్ కి తరలించామని తెలిపారు.

# రాజ్యాంగబద్ధ సంస్థల స్వతంత్రతను కాపాడాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**



జమ్మికుంట ఆగస్టు 8 (వాయిస్ టుడే): దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, నియంతృత్వం వైపు తీసుకెళ్తున్నారని రాజ్యాంగబద్ధ సంస్థలు తమ స్వతంత్రతను కాపాడుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున సిపిఎం కేంద్ర కమిటీ పిలుపుమేరకు (ఎస్ ఐ ఆర్) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్. ప్రత్యేక సమగ్ర సవరణ ను వ్యతిరేకిస్తూ తెలంగాణ చౌక్ లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ "సర్" ఏకపక్షంగా ఉందని, వయోజన ఓటు హక్కు సార్వత్రిక హక్కును ఉల్లంఘిస్తుందన్నారు.

గుర్తింపు ప్రక్రియ రుజువు భారాన్ని వ్యక్తిగత పౌరులపై మోపడం సరికాదన్నారు. పౌరసత్వానికి సంబంధించిన దరఖాస్తులు, డాక్యుమెంటరీ ఆధారాలు అవసరం అవుతాయని పేదవారు ఎక్కడినుండి తీసుకొస్తారని ప్రశ్నించారు. ఆధార్ రేషన్ కార్డులు వంటి సూచికలను మినహాయించి తల్లిదండ్రుల గుర్తింపును తప్పనిసరి చేయడం అవివేకం అన్నారు. బీహార్లో పేదరికం మరియు వలసల రేటు ఎక్కువగా ఉండటం వల్ల లక్షలాదిమంది తమ హక్కులను కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్కువ సమయం, ముందస్తు సంప్రదింపులు లేకుండా హడావిడిగా నెల రోజుల్లో రివిజన్ ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు.

బీహార్ రాష్ట్రంలో ఎలక్షన్ కమిషన్ విడుదల చేసిన ముసాయిదాలో 64 లక్షల ఓట్లు తొలగించారని, ముఖ్యంగా మైనార్టీలు,మహిళల సింహభాగం ఓట్లు తొలగించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాను సవరించే పేరుతో ఎలక్షన్ కమిషన్ ఓటర్ల పోరసత్వాన్ని ఉద్దేశించి అధికారాన్ని స్వాధీనం చేసుకుంటుందన్నారు రాజ్యాంగ పరిధికి వెలుపల ఉన్న అంశం అన్నారు. విదేశీయులను తొలగించాలనే నిరాధారమైన సాకుతో వారు మైనార్టీలు ఇతర గ్రూపులకు చెందిన వారికి ఓటు హక్కు లేకుండా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రక్రియలో అనేక ఉల్లంఘనలు ఉన్నాయని అన్నారు. కోవిడ్ మహమ్మారికి ముందు తీవ్రంగా వ్యతిరేకించిన "సర్' ప్రక్రియనే దొడ్డిదారిన రహస్యంగా అమలు చేయ తల పెట్టారన్నారు.

ఇప్పటివరకు బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తూ వచ్చిన ఎన్నికల కమిషన్ ఇప్పుడు ఆర్ఎస్ఎస్ సంగు/పరివార్ ఎజెండాను అమలుపరచడంలో భాగస్వామిగా మారుతుందన్నారు. దేశవ్యాప్తంగా "సర్' విస్తరించాలని చూస్తూ, ప్రజాస్వామ్య హక్కులపై జరుగుతున్న ఈ దాడిని ఎంత మాత్రం అనుమతించరాదన్నారు. ఎన్ డి ఏ కూటమి భాగస్వామ్యంలో టిడిపి వంటి పార్టీలు "సర్' గురించి తమ అభ్యంతరాలు, ఆందోళనలు వ్యక్తం చేశాయని గుర్తు చేశారు. దేశంలో స్వయం ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగబద్ధ సంస్థలు ప్రభుత్వాలకు లొంగకుండా తమ స్వతంత్రతను కాపాడుకుంటూనే రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ప్రముఖ ఆర్థికవేత్త నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ తప్పుపట్టారని గుర్తు చేశారు. కొందరి గొంతుకలు, దేశంలో వెనుకబడిన ప్రాంతాలకు చెందిన వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించడం సరికాదని చెప్పారన్నారు. ప్రజాస్వామ్య విరుద్ధమైన ఈ ప్రక్రియకు వ్యతిరేకంగా ప్రజలు, ప్రజాస్వామ్యవాదులుప్రగతిశీల శక్తులు, ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి, గుడి కందుల సత్యం, జి బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు ఎడ్ల రమేష్, నాయకులు శనిగరపు రజనీకాంత్, తిప్పారపు సురేష్, జి తిరుపతి నాయక్, గజ్జల శ్రీకాంత్, శివరాజ్, కనకరాజు, సాగర్, అరవింద్, వినయ్ సాగర్, సందేశ్, కండె రాజు, లక్కీ తదితరులు పాల్గొన్నారు.



## పేదల ఇండ్లు కూల్చితే ఖబర్దార్

**డ్యామ్ సేఫ్టీ అధికారులు ఇచ్చిన నోటీసులను వాపస్ తీసుకోవాలి**

**సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం**

కరీంనగర్,ఆగస్టు 08(వాయిస్ టుడే): కరీంనగర్ లోని సప్తగిరి కాలనీ పక్కనే ఉన్న హస్తినాపురం కాలనీ పేదలకు ఇచ్చిన నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని లేదంటే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉధృత పోరాటాలు చేస్తామని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం హెచ్చరించారు. సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో హస్తినపురం బతుకమ్మ కాలనీ పేదల ఇండ్లను సందర్శించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. గత 25 సంవత్సరాల నుండి ఎస్సారెస్పీ డ్యామ్ లో భూములు కోల్పోయిన వారికి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇచ్చిందని, మున్సిపల్ అనుమతులతో అన్ని రకాల పనులు చెల్లిస్తూ పేదలు జీవిస్తున్నారని. అటువంటివారిని ఇండ్లు కాలి చేయాలని, లేదంటే కూల్చివేస్తామని డ్యామ్ సేఫ్టీ అధికారులు నోటీసులు ఇచ్చారని బాధితులు సిపిఎం బృందానికి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి గుడికందుల సత్యం మాట్లాడుతూ 25 సంవత్సరాల నుండి అన్ని అనుమతులతో నిర్మించుకున్న పేదల ఇండ్లను ఎట్లా కూల్చుతారని ప్రశ్నించారు. పేదల ఇంటి ఒక్క ఇటుక కూల్చిన సిపిఎం ఆధ్వర్యంలో బుల్డోజర్లకు అడ్డుపడి పేదల ఇండ్లను రక్షిస్తామని అన్నారు. గత పాలకులు అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఒక్క ఇల్లు ఇవ్వకపోగా,ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం, ప్రజల పాలన అంటూ పేదలను మోసం చేస్తున్నారని, పేదలకు ఇండ్లు ఇవ్వకపోగా ఉన్న ఇండ్లనే కూల్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పైన, కాంగ్రెస్ ప్రభుత్వం గత బిఆర్ఎస్ ప్రభుత్వం పైన ఆరోపణలు చేసుకుంటూ పేదలను వంచిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ స్థలాలను రియల్ ఎస్టేట్ వ్యాపారులు,భూ బకాసురులు దర్జాగా కబ్జాలు చేస్తూ అపార్ట్మెంట్లు కడుతుంటే చూస్తూ ఊరుకుంటున్న అధికారులు,పేదల ఇండ్లను మాత్రం కూల్చడానికి ఉత్సాహం చూపుతున్నారని మండిపడ్డారు. హస్తినపురంలోని పేదల ఒక్క ఇల్లును కూల్చిన సిపిఎం ఆధ్వర్యంలో అడ్డుకొని పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నోటీసులను వెంటనే వాపస్ తీసుకోవాలని, లేదంటే పేదల పక్షాన దశలవారీగా పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.బీమసాహెబ్,నగర కమిటీ సభ్యులు,గాజుల కనకరాజు, వినయ్,నాయకులు సందేశ్, శివరాజ్, సన్నీ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ కింద రూ.1.92 కోట్ల సాయం

**మానకొండూర్,తిమ్మాపూర్ లో**

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**



మానకొండూర్,ఆగస్టు 08(వాయిస్ టుడే): ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 17, 18వ విడతల్లో మానకొండూర్ నియోజకవర్గానికి కోటి 92 లక్షల 73 వేల 700 రూపాయలు మంజూరైనట్టు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. మానకొండూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ మానకొండూరు మండలానికి 208 మందికి లబ్ధిదారులకు 55 లక్షల 99 వేలు, శంకరపట్నం మండలానికి చెందిన 109 మందికి 28,80,500 రూపాయలు,తిమ్మాపూర్ మండలానికి చెందిన 148 మందికి 42,17,000 రూపాయలు, గన్నేరువరం మండలానికి చెందిన 70 మందికి 18,73,000 రూపాయలు, బెజ్జంకి మండలానికి చెందిన 50 మందికి 13,52,000 రూపాయలు, ఇల్లంతకుంట మండలానికి చెందిన 125 మందికి 33,52,000 రూపాయలు మంజూరైనట్టు ఆయన వివరించారు. అందులో భాగంగానే వీటిని ఆయా మండలాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. మానకొండూర్ నియోజకవర్గ నుంచి ఇప్పటివరకు 6,837 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తులు పెట్టుకున్నారని ఎమ్మెల్యే చెప్పారు. వీటిలో ఇప్పటి వరకు 75 శాతం మేరకు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సాయం మంజూరైనట్టు ఆయన వివరించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి నుంచి సాయం అందించే ప్రక్రియను వేగవంతం చేశామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమలరెడ్డి,పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, తాళ్లపల్లి నరేష్,కొండ్ర సురేష్,మడుపు ప్రేమ్ కుమార్ గొల్లెన కొమరయ్య, మహేందర్,సహదేవ్,నాగిశెట్టి రాజయ్య,సాయిరి దేవయ్య, దూలం వీరస్వామి,మల్లికార్జున్ పాల్గొన్నారు.

# మడిపల్లి గ్రామంలో కార్బన్ సెర్చ్ నిర్వహించిన పోలీస్

**అడిషనల్ డిసిపి వెంకటరమణ,జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్,హుజురాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యం లో కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహణ**




జమ్మికుంట ఆగస్టు 8 (వాయిస్ టుడే): శుక్రవారం తెల్లవారుజామున మడిపల్లి గ్రామంలో ఎన్నడూ లేని విధంగా పోలీసులు ఊరిని చుట్టుముట్టడంతో గ్రామ ప్రజలకు ఏమి జరుగుతుందోనని తెలియక భయాందోళనకు గురయ్యారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు శుక్రవారం జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో పోలీసులు ప్రజలతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి వెంకటరమణ,ఏసీపీ మాధవి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మడిపల్లి గ్రామంలో అనుమానిత ప్రదేశాలను పరిశీలించడం జరిగిందన్నారు. మీ ప్రాంతంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వారు గ్రామస్తులకు సూచించారు. మత్తు పదార్థాల వల్ల జీవితాలను నాశనం చేసుకోవద్దని వాటిని ఎక్కడ ఎవరు నమ్మినట్లు తెలిసిన పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మత్తు పదార్థాలు అమ్మిన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని అద్దెకు ఇల్లు ఇవ్వబోయే వారు ముందుగా వ్యక్తుల గుర్తింపు పత్రాలు పరిశీలించాలన్నారు. గంజాయి మత్తు పదార్థాలు సైబర్ క్రైమ్ పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. నేటి యువత గంజాయి డ్రగ్స్ కు దూరంగా ఉండాలని డ్రగ్స్ అరికట్టేందుకు రూపొందించిన వాల్ పోస్టర్లను డిసిపి వెంకటరమణ, ఏసీబీ మాధవి, సిఐ రామకృష్ణ గౌడ్ ప్రజా ప్రతినిధులు నాయకులు పోలీసు అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అసాంఘిక కార్యకలాపాలను అంకట్టేందుకే కార్బన్ సెర్చ్, ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు, అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్ సీజ్ చేసినట్లు వారు తెలిపారు. అనంతరం వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ మాధవి, జమ్మికుంట సీఐ సుధగాని రామకృష్ణ గౌడ్, జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, హుజురాబాద్ సిఐ కరుణాకర్, కరీంనగర్ సిఐ లు పుల్లయ్య, శ్రీనివాస్, జమ్మికుంట ఎస్సై సతీష్, హుజురాబాద్ ఎస్సై యూనస్ అహ్మద్ అలీ, శంకరపట్నం ఎస్సై శేఖర్ రెడ్డి, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి, సైదాపూర్ ఎస్సై సిహెచ్ తిరుపతి మరియు 89 మంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదలకో న్యాయం... ధనవంతులకో న్యాయమా ?

### చెరువుల్లో అనుమతులు లేకుండానే అక్రమ కట్టడాలా?

### అమృత్ టెండర్ల పేరుతో భారీ కుంభకోణం

### – సర్దార్ రవీందర్ సింగ్



కరీంనగర్, ఆగస్టు 08(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ మాజీ మేయర్ , తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని ఇరిగేషన్ శాఖ అధికారులు పెదోళ్ళను ఇబ్బందులకు గురిచేయాలని, నగరంలోని డ్యాం వద్ద ఏళ్లుగా నివసిస్తున్న ప్రజల పై కక్ష సాధింపు చర్యలకు రేవంత్ రెడ్డి సర్కార్ కొత్త డ్రామా ఆడుతుంది .జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమృత టెండర్లు నిర్వహించి 145 కోట్ల టెండర్ ఎవరికి మంజూరు చేశారో చెప్పాలని మాజీ మేయర్ , రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జిల్లాలో అమృత టెండర్లు నిర్వహించి నగరంలో రెండు నీటి ట్యాంక్ లను పూర్తిగా చెరువుల్లో నిర్మిస్తున్నారని ఆరోపించారు. సర్వే నంబర్ 26,5 ఎకరాలు సీతారాంపూర్ లో చెరువుల్లో నీటి ట్యాంక్ లను నిర్మించడం ఏమిటని , ప్రజలకేమో 200 మీటర్ల దూరం లో నిర్మించాలని నోటీసులు జారీ చేసి, ఇప్పుడు అధికారులే నామమాత్రంగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ అనుమతులతోనే నగరంలో రెండు నీటి ట్యాంక్ లను నిర్మిస్తున్నారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.కాంట్రాక్టర్ లు నీకు చుట్టమని ఎక్కడ బడితే అక్కడ దోచుకునే నీచపు బుద్ధి చూపిస్తూ అహంకారంతో దిగజారి చెరువుల్లో నీటి ట్యాంక్ లని నిర్మిస్తారా అంటూ ధ్వజమెత్తారు .చెరువుల పరిసర చుట్టు ప్రాంతాల్లో ఉన్న వందల కోట్ల భూములను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కబ్జా చేయడానికి ప్రయతిస్తుందని వాఖ్యానించారు. కరీంనగర్ జిల్లాలో అతిదారుణంగా భూములు కబ్జాకు గురవుతున్నాయని నగర వ్యాప్తంగా అక్రమ కట్టడాలు అనుమతులు లేకుండానే నిర్మిస్తున్నారని మాజీ మేయర్ , రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ విమర్శించారు.ఇన్నాళ్లుగా నీటి ట్యాంక్ లను పహారా 50మీటర్ల నిర్మించాలని చెప్పారు. ఇప్పుడేమో ఇష్టానుసారంగా 200 మీటర్ల వరకు పెంచారని, ప్రజలను బెదిరింపులకు గురి చేసి నోటీసులు జారీ చేసి సమీపంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు నోటీసులు ఎందుకు ఇవ్వలేదని సర్దార్ రవీందర్ సింగ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.కరీంనగర్ జిల్లాలో పద్మనగర్ లో విద్యుత్ సంబంధిత పనులకుఅనుమతులు లేకుండానే కట్టడాలు చేస్తున్నారని, వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ మేయర్ , రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ డిమాండ్ చేశారు . పెదోళ్లకి, గారిబొల్లకి, కూలీ పనులు చేసుకునే ప్రజల పట్ల అన్యాయంగా నోటీసులు జారీ చేస్తే సర్దార్ రవీందర్ సింగ్ ఊరుకోడని వార్నింగ్ ఇచ్చారు.కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ కూడా అక్కడే నివసిస్తారని 200 మీటర్ల లోపల ఉన్న వారికి ప్రభుత్వం నోటీసులు ఎందుకు జారీ చెయ్యలేదని ప్రశ్నించారు.200 మీటర్ల పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు ఇవ్వకుండా కేవలం పేద ప్రజలకే నోటీసులు ఇవ్వడం పై సరదా రవీందర్ సింగ్ మండిపడ్డారు . కరీంనగర్ జిల్లాలోని కొత్తపల్లి సీతారాంపూర్ ప్రాంతాల్లో కబ్జా చేసే యువచనలో ప్రభుత్వం ఉందని అమృత్ టెండర్లు నిర్వహించిన కాంట్రాక్టు ఎవరు ఇచ్చారో ప్రజలకు బహిర్గతం చేయాలని సర్దార్ రవీందర్ సింగ్ ప్రశ్నించారు .నగరంలోని అమృత్ టెండర్లు 145 కోట్లతో ట్యాంక్ నిర్మాణానికి అనుమతులు జారీ చేశారా ? మీ అనుమతులు లేకుండానే నిర్మిస్తున్నారా ? అని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ,మున్సిపల్ కమిషనర్ సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపించారు.కరీంనగర్ జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ వెంటనే అమృత్ టెండర్లకు అనుమతులు జారీ చేసినట్లుగా బహిర్గతం చేయాలని లేకుంటే హై కోర్టు ను ఆశ్రయిస్తామని, ట్రేస్ పాస్ కింద కేసులు నమోదు చేస్తారని అన్నారు. పేదల మీద కాకుండా మీ నిర్మాణాలపై ప్రతాపం చూపాలని బలహీనులనీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని సర్దార్ రవీందర్ సింగ్ గారు అన్నారు.స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి చుట్టమని కాంట్రాక్టర్లు టెండర్లు నిర్వహించి చెరువుల్లో నీటి ట్యాంక్ లను నిర్మిస్తున్నారని విమర్శించారు. పెదోళ్లకు నోటీసులు జారీ చేసి మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎందుకు నోటీసులు ఇవ్వలేదని సర్దార్ రవీందర్ సింగ్ ప్రశ్నించారు. వెంటనే చర్యలు తీసుకోవాలని , నగరంలో పేద ప్రజలకు ఇచ్చిన నోటీసులను వెన్నక్కి తీసుకోవాలని చెరువుల నిర్మాణం పరిసర ప్రాంతాల్లో ఉన్న భూములను కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని మాజీ మేయర్ , రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ కరీంనగర్ జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ ను డిమాండ్ చేశారు.



## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్

కరీంనగర్, ఆగస్టు 08(వాయిస్ టుడే): జిల్లా కేంద్ర కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను అదరపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ ఆర్డీవో కే. మహేశ్వర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ , బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, ఎంఐఎం పార్టీ ప్రతినిది అబ్బాస్ సమీ, బర్కత్ ఆలీ, టిడిపి పార్టీ ప్రతినిది కళ్యాడపు ఆగయ్య పాల్గోన్నారు.




## పట్టణ ప్రకృతి వనం అభివృద్ధి చేయాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,ఆగష్టు 08(వాయిస్ టుడే): కరీంనగర్–సిరిసిల్ల బైపాస్‌లోని పట్టణ ప్రకృతి వనాన్ని అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.నీటి కొలనులు, కలువ, పూల మొక్కలతో సుందరీకరణ చేయాలని, కొత్త మొక్కలను సంరక్షించి ఖాళీ ప్రదేశాల్లో మరిన్ని నాటాలని సూచించారు. శుక్రవారం కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి వనంలో మొక్కలు నాటారు.



## శ్రీ రాజరాజేశ్వర జలాశయ నిర్వాసితుల సమస్యలు కొరకై ఈటెల రాజేందర్ కు వినతి పత్రం అందించిన ముంపు గ్రామాల ప్రజలు

### పరిష్కారానికి కృషి చేస్తాను: పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 8: మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నివాసంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మానువాడ వద్ద నిర్మించిన శ్రీ రాజరాజేశ్వర జలాశయం (మధ్య మానేరు) నిర్వాసితుల సమస్యల కొరకై శుక్రవారం రోజున ముంపు గ్రామాల ప్రజలు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్వాసితుల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదని, ఈ ప్రభుత్వంలోనైనా నిర్వాసితుల సమస్యలు పరిష్కారం అవుతాయని అనుకున్నామని, కానీ ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నదని కాబట్టి మా శ్రీ రాజరాజేశ్వర జలాశయ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించే విధంగా ఈ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, మా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఈటెల రాజేందర్ ని కలిసి ముంపు గ్రామాల ప్రజలు విన్నవించారు. ఈటెల రాజేందర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మధ్య మానేరు పోరాట కమిటీ ఉపాధ్యక్షులు కొండం శ్రీనివాస్ రెడ్డి, నీలోజిపల్లి మాజీ ఉపసర్పంచ్ చెంచు నాగరాజు, గ్రామస్తులు ఆవుల లక్ష్మణ్, రాజేంద్రప్రసాద్, ఎర్ర శ్రీకాంత్, మోహన్ బాబు, తదితరులు ఉన్నారు.



## రైతులకు నానో యూరియా పై అవగాహన కల్పించిన మండల వ్యవసాయ అధికారి ప్రణీత

వాయిస్ కూడా ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 8: ప్రాథమిక సహకార సంఘం, కోరేం, బోయినిపల్లి మండల కేంద్రం లోని ఎరువుల దుకాణాల్లో రైతులను కలిసి నానో యూరియా ఉపయోగాలు వివరించడం జరిగింది. 500 మి. లీ. నానో యూరియా ఒక బస్తా యూరియా తో సమానం. ఇందులో 20 శాతం నత్రజని ఉంటుంది. నేల, గాలి, నీటి కాలుష్యము తగ్గించి, కీటకాల తెగుళ్ల ఉధృతిని తగ్గిస్తుంది.వరి, మొక్కజొన్న, ప్రత్తి పంటలలో 2వ ,3 వ దఫలల్లో పై పాటుగా వేసే యూరియా ని ఈ నానో యూరియా పూర్తిగా భర్తీ చేయగలదు . ఈ నానో యూరియా ని పురుగుమందులతో కలిపి డ్రోన్ల ద్వారా పిచికారీ చేస్తే రైతుకు ఖర్చు తగ్గి, మరింత సమర్థవ%శీ%తంగా పని చేస్తాయని మండల వ్యవసాయ అధికారిణి ప్రణీత తెలిపారు. వర్షాలు కురుస్తున్నప్పుడు ఎరువులు వేయడం కానీ, పిచికారీ చేయడం కానీ చేయకూడదు అని రైతులకు సూచించారు.



## లబ్ధిదారుల ఇంటికి వెళ్లి రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 8: తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డులు శుక్రవారం బోయిన్పల్లి మండల కేంద్రంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది.. చైర్మన్ మాట్లాడుతూ ప్రతి పథకం కాంగ్రెస్ ప్రభుత్వం లో నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బోయినిఎల్లేష్ యాదవ్, సంబ లక్ష్మిరాజం, పిట్టల రమేష్, నల్లమోహన్, ధ్యావ మహిపాల్ రెడ్డి, మ్యాన కరుణాకర్, పొత్తూరి మహేందర్, మొగులోజి శ్రీకాంత్, బోయిని పరశురాం, గుంటి జలంధర్, బోయిన మల్లేశం, మాడిశెట్టి పురుషోత్తం, నల్లగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన ఉత్సవ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ

హుజూరాబాద్ ఆగస్టు 8 (వాయిస్ టుడే) : హుజూరాబాద్ పట్టణంలోని కేసీ క్యాంపులో గల వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, సుదర్శణ నారసింహ ఉత్సవ మూర్తి ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాగా నూతన ఉత్సవ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ పూజా కార్యక్రమాలు మంగళవారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అర్చకులు నిఖిలాచార్యులు, నందకిశోరాచార్యులు, శ్రీహర్షచార్యులు, సుదర్శనా చార్యులు, రామాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ విగ్రహాలను గూడూరు ప్రభాకర్ రెడ్డి సుమావాణి, ఊరడి సుధాకర్ రెడ్డి–సుగుణ, పీవీ నరేష్, సారయ్య– సుజాత, చందా నగేష్– జ్యోతి, రాజు, సురేందర్, గణపతిరెడ్డి బహూకరించారు. కాగా శుక్రవారం ఆలయంలో ప్రాయశ్చిత్త హోమం, మహా పూర్ణాహుతి, ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాల తో పాటు, నేత్రోన్మలనం, కుంభప్రోక్షణ, ద్రిష్టి కుంభ, శాంతి కళ్యాణం, ఋత్విక్ గరణం, మహదాశీర్వచనం, తీర్థప్రసాద గోష్ఠి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మోహన్ రెడ్డి దంపతులతో పాటు, ఉపాసి సురేందర్ దంపతులు తోపాటు భక్తులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో సిట్ విచారణకు హాజరైన బోయినపల్లి ప్రవీణ్ రావు

### ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐ విచారణకు అప్పగించాలి

### బీజేపీ కరీంనగర్ పార్లమెంటరీ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు



కరీంనగర్,ఆగస్టు 08(వాయిస్ టుడే): ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి హైదరాబాద్ లో సిట్ పోలీసుల విచారణకు బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు హాజరయ్యారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణ నిమిత్తం పోలీసులు అడిగిన అన్ని ప్రశ్నలకు ప్రవీణ్ రావు సమాధానం ఇచ్చారు. అంతకుముందు కేంద్ర హోంమంత్రి శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సైతం సిట్ విచారణకు హాజరయ్యారు.గత కెసిఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం తన ఫోన్ ట్యాప్ చేయడం దుర్మార్గమన్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుకునే సంభాషణలను సైతం రికార్డు చేసిన నీచమైన చరిత్ర బీఆర్ఎస్ సర్కార్ దేనని ప్రవీణ్ రావు తీవ్రంగా మండిపడ్డారు.తీవ్రమైన ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నెలల తరబడి సాగదీస్తోందని విమర్శించారు. అందుకే ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణ జరిపించేదాకా విడిచిపెట్టమని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం

కరీంనగర్, ఆగస్టు 08(వాయిస్ టుడే): గంగాధర మండలకేంద్రనికి చెందిన రాజుల ఆదిరెడ్డి కరీంనగర్ – జగిత్యాల రహదారిపై వాహనం ఢీకొని మృతి చెందగా విషయం తెలిసిన వెంటనే చొప్పదండి శాసన సభ్యులు డా మేడిపల్లి సత్యం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృత దేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.





# మహాశక్తి ఆలయంలో పూజలో పాల్గొన్న హెూం శాఖ సహాయ మంత్రి బండి

కరీంనగర్, ఆగస్టు 08(వాయిస్ టుడే): వరలక్ష్మి వ్రతం సందర్భంగా శ్రీ మహా శక్తి దేవాలయంలో అమ్మవార్ల పూజలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు. శ్రావణ మాసంలో విశేషంగా జరుపుకునే వరలక్ష్మి వ్రతంకు మంత్రి సతీ సమేతంగా హాజరు అయి పూజలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రి హైదరబాద్ సిట్ ఎదుట వాగ్మూలం పూర్తి అయిన తరువాత నేరుగా కరీంనగర్ ప్రయాణమై అమ్మవార్లను దర్శించుకున్నారు.

# ఏవెన్యూ ప్లాంటేషన్ చెట్లను కూల్చివేసిన దుండగులు



వాయిస్ టుడే తొర్రూర్ ఆగస్టు 8: మండలంలోని చీకటయపాలెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గత కొన్ని సంవత్సరాల నుండి ఏపుగా పెరిగిన ఏవెన్యూ ప్లాంటేషన్ చెట్లను గుర్తు తెలియని దుండగులు కూల్చివేసి నట్లు పంచాయతీ కార్యదర్శి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు పంచాయతీ కార్యదర్శి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చీకటియపాలెం గ్రామంలో రోడ్డు వెంట ఇరువైపుల పచ్చదనం కోసం దాదాపు కిలోమీటర్ దూరం చెట్లను గతంలో నాటడం జరిగిందని అవి ఏపుగా పెరిగి గ్రామానికి వచ్చే సందర్శకులకు ఆహ్లాదకరంగా నీడనిచ్చే విధంగా ఉన్నాయని అటువంటి చెట్లను స్థానిక ఊరికి దగ్గరలోని చిదురాల చంద్రయ్య భూమి వద్ద దాదాపు 15 నుండి 20 చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు కూల్చి వేసినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షరీఫ్ తెలిపారు. గ్రామానికి ఆహ్లాదకరంగా ఉండే చెట్లను కూల్చివేయడంతో గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. చర్లపాలెం గ్రామం వద్ద నుండి చీకటాయపాలెం గ్రామానికి వచ్చేవరకు నీడనిచ్చే విధంగా ఉన్న చెట్లను కూల్చివేయడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కూల్చివేసిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు...

# రాజరాజేశ్వరి దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం



హన్మకొండ / హసన్ పర్తి ( వాయిస్ టుడే ) ఆగష్టు 08 : హసన్ పర్తి పాత మార్కెట్ శ్రీ రాజరాజేశ్వరి దేవాలయనికి శ్రావణ శుక్రవారం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఆలయ అర్చకులు సుమనాచార్యులు వేదమంత్రోచ్ఛరణలమధ్య సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని భక్తుల సమక్షంలో నిర్వహించడం జరిగినది. వరలక్ష్మి వ్రతం తదనంతరము వరలక్ష్మి వ్రతం విశిష్టత తెలిపే చారుమతి కథను భక్తులకు వినిపించి,తదుపరి ధూప దీప నైవేద్యాలను అమ్మవారికి సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్ మాట్లాడుతూ శ్రావణమాసం ఎంతో పరమ పవిత్రమైన మాసంగా హిందువులు భావిస్తారని, ఈ శ్రావణ మాసంలో వరలక్ష్మి వ్రతం %౦% కుంకుమ పూజలు ఈ దేవాలయంలో గత 17 సంవత్సరములుగా నిర్వహిస్తున్నామని ఈ వరలక్ష్మి వ్రతంలో పాలుగొన్న భక్తులకు అమ్మవారు అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలను అమ్మవారు ప్రసాదిస్తుందని ప్రగాఢంగా భక్తుల నమ్మకం అనిఅన్నారు.

ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు కందుకూరి శేషవేణి, చకిలం సులోచన, సంధ్య నిరోష, గంట విజయ, తోట స్వప్న, గుండమీది విజయ, చల్ల లత, తోట వసంత, కొండమీది స్వరూప, ప్రవంతి, రాపోలు ఉప్పలమ్మ, ముత్యాల నాగరాణి, తలకొక్కుల రాజకుమారి, గౌరిశెట్టి రాజేశ్వరి, తోట అరుణ, ఉప్పుల సుగుణ, తోట నక్షత్రాయి, పెరుమండ్ల స్వప్న, దోనేపాటి కళ్యాణి, కల్పదాసు ధనలక్ష్మి, అనగం పద్మావతి, మోటం రమాదేవి, పాపిశెట్టి విశ్వశ్రీ, నన్నెబోయిన అనూష, నన్నెబోయిన స్వరూప, తిప్పారపు స్వర్ణలత, వనమ్మ అలాగే మహిళ భక్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

# హనుమకొండ ఆరోగ్యశాఖ ద్వారా ప్రజలలో అవగాహన కార్యక్రమం

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం తమ వంతు బాధ్యత

## హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

హనుమకొండ, వాయిస్ టుడే: సీజనల్ వ్యాధులు ముఖ్యంగా దోమకాటు వలన వ్యాపించే మలేరియా, డెంగ్యూ నివారణలో భాగంగా హనుమకొండ ఆరోగ్యశాఖ ద్వారా ప్రజలలో అవగాహన కలిగించేందుకు వినూత్నమైన ప్రయత్నంలో భాగంగా దోమలు పుట్టకుండా, పెరగకుండా, కుట్టకుండా తీసుకోవాలసిన చర్యలను ప్రత్యక్షంగా శుక్రవారం లష్కర్ సింగారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రదర్శించడం జరిగిందని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్. అప్పయ్య తెలియజేశారు. ఇందులో భాగంగా దోమల ఆవాసాలైన టైర్లు, కొబ్బరి బొండాలు, వాడి పడేసిన ప్లాస్టిక్ గ్లాసులు, పూల కుండీలు, ప్లాస్టిక్ వస్తువులతో పాటుగా దోమలు కుట్టకుండా తీసుకునే చర్యలైన దోమతెర వాడుతు వ్యక్తి ప్రశాంతంగా నిద్రిస్తున్న విధానాన్ని ప్రదర్శించడం జరిగింది. అలాగే అవగాహన సందేశాలతో కూడిన స్టాండి ని ప్రదర్శించడం జరిగింది. కావున మీరు, మేము, మనమందరం తప్పనిసరిగా దోమల నివారణ చర్యలు పాటించి, దోమల నియంత్రణ చర్యలో భాగస్వాములు అవుతూ ఆరోగ్యాన్ని కాపాడుకుందాం తద్వారా ఆరోగ్యపరమైన ఖర్చులను తగ్గించుకుందాం.. ప్రభుత్వానికి సహకరిద్దామని నినదించారు. ఈ కార్యక్రమంలో అడిష నల్ డిఎంహెచ్ఓ డాక్టర్.టి. మదన్ మోహన్ రావు, వైద్యాధికారి డాక్టర్ హైదర్, జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ బాబు, విష్ణవ్ కుమార్, మరియా థామస్, శ్రీనివాస్, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్త లు పాల్గొన్నారు.

## డ్రై డే, జ్వర సర్వే పర్యవేక్షణ..

డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, డాక్టర్ టి. మదన్ మోహన్ రావు లు గోపాల్ పూర్ ప్రాంతంలోని వేంకటేశ్వర కాలనీ లో ఆరోగ్య సిబ్బంది డ్రై డే తో పాటు ఇంటింటి జ్వర సర్వే, ర్యాపిడ్ టెస్ట్ లు నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గృహాలను సందర్శించి వారికి తగిన సూచనలు చేయడం జరిగింది. ప్రజలు తమ ఇంటి చుట్టూ, కాంపౌండ్ ల ప్రక్కన పెరిగిన గడ్డి, చిన్న చిన్న పొదలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం తమ వంతు బాధ్యతగా భావించాలన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోంది

## మెజారిటీ ఎంపీలున్న రిజర్వేషన్ సాధించకపోవడం సీఎం చిత్తశుద్ధికి నిదర్శనం

## రాహుల్ గాంధీ ప్రధాని ఎన్నడు కావాలి.. బీసీ రిజర్వేషన్ ఎన్నడు రావాలి??

## మరొక్కసారి బీసీ ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం..

## వేల కోట్ల కాంట్రాక్టు లు మంత్రి పొంగులేటి కి, మెగా కృష్ణారెడ్డికి..

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఛీఫ్ విప్ వినయ్ భాస్కర్ తో కలిసి మధుసూధన చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుసుధన చారి మాట్లాడుతూ ఈ నెల 5, 6 తేదీల్లో బీసీ అంశంపై రేవంత్ రెడ్డి ఢిల్లీలో భూకంపం సృష్టిస్తామని చెప్పి తన అసమర్థతతో బీఆర్ఎస్, బీజేపీ ని తిట్టి తన దొల్లతనాన్ని నిరూపించావని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అంటే సోనియా, రాహుల్, ఖర్గే అయితే అలాంటి అగ్రనాయకత్వమే నిన్న ఢిల్లీ బీసీ రిజర్వేషన్ ధర్నాలో లేరని ఎద్దేవాచేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాడు టీఆర్ఎస్, బీఆర్ఎస్ కు ఉన్న ఎంపీ ల సంఖ్య చాలా తక్కువ కానీ నేడు మెజారిటీ సంఖ్య ఎంపీలు ఉన్న కాంగ్రెస్ కి బీసీ రిజర్వేషన్ సాధించకపోవడం సీఎం చిత్తశుద్ధికి నిదర్శనం అని అన్నారు. అనేక సందర్భాల్లో సోనియాని బలి దేవత అన్న రేవంత్ రెడ్డి నేడు ఎలా మాట్లాడుతున్నాడో ఆయన మాట మార్చే విధానానికి తార్కణం అని తెలిపారు. రాష్ట్రపతి అపాయింట్మెంట్ దొరకలేదు అని సీఎం అంటున్నారు మీ నాయకులే మీకు అపాయింట్మెంట్ ఇవ్వడం లేదని రేవంత్ రెడ్డిని ఎద్దేవాచేశారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే బీసీ రిజర్వేషన్ అమలు చేస్తారు అంటున్నారు కదా రాహుల్ గాంధీ ప్రధాని ఎన్నడు కావాలి బీసీ రిజర్వేషన్ ఎన్నడు రావాలని ఎద్దేవాచేశారు. దేశంలో, రాష్ట్రంలో బీసీల ద్రోహి పార్టీ గా కాంగ్రెస్ పార్టీ గుర్తించాలని మధుసుధన చారి ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం ప్రభుత్వ మాజీ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరొక్కసారి బీసీ ప్రజల్ని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ద రామయ్య అనే పక్క రాష్ట్ర బీసీ ముఖ్యమంత్రిని తీసుకొచ్చి ఎన్నికల ముందు బీసీ అంశంపై వాగ్దానం చేసింది కానీ నాటి హామీలు నేటి కాంగ్రెస్ మోసాలుగా మారాయన్నారు. బీసీ లకు ప్రతీ బడ్జెట్ లో 20 వేల కోట్లు పెడుతామని కాంగ్రెస్ పోయిన రెండు బడ్జెట్ లల్లో 7 మరియు 10 వేల కోట్లే కేటాయించారని గుర్తుచేశారు. లక్ష కోట్లు బీసీ లకు కేటాయిస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని, రాష్ట్రంలో బీసీ లకు అన్ని రంగాల్లో 42 శాతం అవకాశాలు కల్పిస్తామని వేల కోట్ల కాంట్రాక్టు లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మెగా కృష్ణారెడ్డికి ఇచ్చారు కానీ బీసీ కాంట్రాక్టర్లకు ఇవ్వలేదు అతి త్వరలో కాకతీయ యూనివర్శిటీ వేదికగా బీసీ హక్కుల కోసం పోరాటాలకు శ్రీకారం చుడతామన్నారు. ఈ నెల 14న కరీంనగర్ వేదికగా బీసీ ల కోసం బీఆర్ఎస్ పార్టీ హయాంలో బహిరంగ సభను నిర్వహించనున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, నాయకులు చింతం సదానందం, జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్, నాయిముద్దీన్, శోభన్, జానకిరాములు, విజయ్ రెడ్డి, ఖలీల్, రాజు యాదవ్, వినీల్ రావు, రాజ్ కుమార్, శ్రీధర్,ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమన్ స్కూల్‌లో రక్షాబంధన్ వేడుకలు



వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 08 : నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనము దేశానికి రక్ష అంటూ విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని రక్షాబంధన్ ఉత్సవాన్ని జరుపుకున్నారు. అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని కరీమాబాద్ లో గల స్థానిక న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హై స్కూల్లో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ అధ్యక్షతన ప్రధానోపాధ్యాయురాలు కోడం సవిత ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో రక్ష బంధన్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు రాఖీలు కట్టుకొని శు భాకాంక్షలు తెలుపుకున్నారు. కరస్పాండెంట్ శ్రీధర్ మాట్లాడుతూ అన్నాచెల్లెల బంధానికి ప్రతీక రక్ష బంధన్ ఈ పండుగ అన్నారు విద్యార్థులంత, అన్నాచెల్లెళ్ల వలె కలిసి మెలసి ఉండాలని సమస్యలను సమిష్టిగా అధిగమించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారని వారు తెలిపారు.



# బీహార్‌లో ఓట్ల ఏరివేత.. అప్రజాస్వామిక చర్య

తొర్రూరు, ఆగస్ట్ 8 వాయిస్ టుడే : బీహార్ రాష్ట్రంలో అక్రమంగా ఓట్ల ఏరివేత కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టడం అప్రజాస్వామిక చర్య అని సిపిఎం పార్టీ తొర్రూర్ మండల కార్యదర్శి ఎండి యాకుబ్ అన్నారు. శుక్రవారం తొర్రూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బీహార్ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ కలిసి ఎన్నికల్లో గెలవడం కోసం అప్రజా స్వామిక చర్యకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని వారు అన్నారు. ఈసీ కక్షపూరితంగా ముస్లింలను బెంగాలీలను ప్రతిపక్ష ఓటర్లను టార్గెట్ చేసుకొని 64 లక్షల ఓట్లను అక్రమంగా తీసివేయడాన్ని సిపిఎం పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నామని వారు ఈ సందర్భంగా అన్నారు. బీహార్ రాష్ట్ర పరిణామాలు దేశ ప్రజలందరినీ ఆందోళనకు గురి చేస్తుందని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం ఇలాంటి ఆ ప్రజాస్వామిక చర్యలను వెంటనే నిలిపివేయాలని లేకుంటే ప్రజలు ప్రజాస్వామిక వాదుల నుండి తీవ్ర వ్యతిరేకతను చూడాల్సి ఉంటుందని, వారు ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మార్క సాంబయ్య, జమ్ముల శ్రీను, సీనియర్ నాయకులు తాళ్ల వెంకటేశ్వర్లు, దొమ్మటి సోమయ్య, గజ్జి రామ్మూర్తి, తిమ్మిడి రవి, ఏకాంతం, పల్లె వెంకటేశ్వర్లు, యాకన్న, నాగన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు, ఆగస్ట్ 8 వాయిస్ టుడే : విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘంజిల్లా అధ్యక్షులు మైస నాగయ్య తెలిపారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మైస నాగయ్య మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు ఆరోగ్యకార్డుపై అన్ని కార్పొరేట్, వైద్యశాలలో ఉచిత వైద్య సదుపా యం కల్పించాలని, ఆర్టీసీ బస్సుల్లో సీనియర్ సిటిజన్లకు 50 శాతం రాయితీ కల్పించాలని, ప్రతీ నెలా 1వ తేదీన పింఛన బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ డి ఏ లను విడుదల చేయాలని, పీఆర్సి అమలు చేయాలని, కాంట్రిబ్యూషన్ ఈ హెచ్ ఎస్ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు.

## .....నూతన కమిటీ ఎన్నిక...

2025-28 సంవత్సరాలకు గాను నూతన కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షునిగా ఇట్టే సోమిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎండి యాకూబ్, కోశాధికారిగా డి వీరభద్రయ్య, అసోసియేటెడ్ అధ్యక్షునిగా మన్సూరు కోటయ్య, ఉపాధ్యక్షులుగా పి.వినోధారెడ్డి, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా పద్మ, సంయుక్త కార్యదర్శిగా బీ. బాలాజీ, కార్యనిర్వాహక కార్యదర్శిగా చెన్నోజు విజయ్ కుమార్, ప్రచార కార్యదర్శిగా వెంకటనారాయణ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వలబోజు సోమయ్య, ఎన్నికల అధికారులు అక్కెర మోహన్ రావు, ప్రసాద్ పాల్గొన్నారు.



# పేదల పక్షపాతి ఝాన్సీరెడ్డి

తొర్రూర్ ఆగష్టు 08 (వాయిస్ టుడే): పేదల పక్షపాతి ఝాన్సీరెడ్డి అని,నియోజక వర్గ అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేస్తుందని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు,జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి అన్నారు.టిపిసిసి-ఉపాధ్యక్షురాలు,పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ-రాజేందర్ రెడ్డిల 43వ వివాహ వార్షికోత్సవం పురస్కరించు కొని తొర్రూర్ పట్టణం లో బాణ సంచాలు కాల్చి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీస్‌లో వారు మాట్లాడుతూ,నియోజక వర్గ ప్రజలంతా ఝాన్సీరెడ్డి కుటుంబ సభ్యు లేనని, ప్రతి కుటుంబ సభ్యునికి ఎల్ల వేళ లా అండ గా ఉంటారని,ఏ కుటుంబ సభ్యులకి కష్టమొచ్చిన వేదోడు వాదోడుగా ఉంటారని,నియోజక వర్గప్రజలే వారి బలం బలగమని, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నారని కొని యాడారు.



## విద్యుత్ శాఖ పల్లె బాట

ముదిగొండ మండలం , ఆగస్ట్ 8 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చిరుమర్రి, గోకినేపల్లి గ్రామాలలో "పల్లెబాట" కార్యక్రమాన్ని మరియు గోకినపల్లి గ్రామంలో వ్యవసాయ రైతులతో " విద్యుత్ శాఖ పొలంబాట" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడిఇ బి.రామకృష్ణా రావు ఏఈ ముదిగొండ యం.శ్రీనివాస్ ఏఈ/పమ్మి వి.నారాయణ మరియు స్థానిక విద్యుత్ వినియోదారులు, రైతులు మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు రైతుల తో నేరుగా మాట్లాడం జరిగింది. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ పరికరాలతో పనిచేసేటప్పుడు విద్యుత్ లైన్ లోని వస్తువులతో పనిచేసేటప్పుడు ప్రమాదాలు బారిన పడకుండా జాగ్రత్త వహించాలని కోరడం జరిగింది అదేవిధంగా గృహ వినియోగలు తమ యొక్క బట్టలను ఆరవేసేటప్పుడు విద్యుత్తు తీగలను/ ఇనుప తీగలను వాడకూడదని ఇన్సులేటెడ్ వైర్లను గాని నైలాను తాళ్ళను గాని వాడుకొని ప్రమాదంలో పడకుండా కాపాడుకోవాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. గృహ వినియోగదారులకు నైలాన్ వైరులు అందజేసి వాటి ఉపయోగాలను తెలపడం జరిగింది. అదేవిధంగా వ్యవసాయ రైతులు కూడా కెపాసిటీర్లు వాడాలని సొంతంగా ట్రాన్సపారమర్స్ మరమ్మతులు చేయడం కానీ చేయవద్దని కోరారు. ముదిగొండ మండలంలోని వివిధ గ్రామాల్లో ఇండ్ల మీద నుంచి వెళ్లే వైర్లను తీసి పక్కకు వేసే పనులు మరియు గ్రామాల్లో కొత్తగా గృహ వినియోగదారులకు ఎల్టీ ఎక్స్టెన్షన్ చేసేటటువంటి పనులు జరుగుతూ ఉన్నాయి అదేవిధంగా స్తంభాల మధ్య దూరం ఎక్కువగా వుండి ప్రమాదకరంగా ఉన్న చోట మిడిల్ పోల్స్ వేయడం మరియు పాడైపోయిన స్తంభాలను మార్చడం వంటి పనులు జరుగుతున్నాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు



## పర్వతాపూర్‌లో ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ఠ

పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు.



వాయిస్ టుడే న్యూస్, ఆగస్టు 08 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ నందు భక్తి శ్రద్ధల నడుమ శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా జరిగింది. పోచమ్మ దేవాలయ ప్రాంగణం భక్తుల హర్షధ్వనులతో మార్మోగింది. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు భగవంతుని ఆశీస్సులు అందుకోవాలని ఇరు పార్టీల నాయకులు కోరుకున్నారు.

## ఉమెన్ ట్రాఫికింగ్ పై అవగాహన సదస్సు

### ఉమెన్ ట్రాఫికింగ్ పై సలహాలు సూచనలు అందజేసిన ఉమెన్ ట్రాఫికింగ్ డివిజన్ ఇంచార్జ్ అలీ మహమ్మద్

వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 9 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు సిద్దార్థ హై స్కూల్ లో ఉమెన్ ట్రాఫికింగ్ గురించి విద్యార్థులతో మాట్లాడడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులకు తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అపరిచిత వ్యక్తులు ఇచ్చే తినుబండారాలు తినవద్దని మరి స్కూలుకు వచ్చే క్రమంలో తెలియని వ్యక్తుల టూ వీలర్స్ పై ప్రయాణం చేయవద్దని తెలియని వారిని లిఫ్ట్ అడగరాదని తల్లిదండ్రుల అనుమతులు విద్యార్థులు ఎవరికి ఇవ్వరాదని విద్యార్థినిలు తగు జాగ్రత్తతో అపరిచిత వ్యక్తులతో మాట్లాడకుండా ఉండాలని ఏదైనా ప్రమాదం అనిపిస్తే షీ టీంకు కాల్ చేయవచ్చునని పోలీసులు ఎప్పుడు అందుబాటులో ఉంటారని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిద్దార్థ హై స్కూల్ ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి షీ టీం కృష్ణ హెడ్ కానిస్టేబుల్ మొగిలి నాయక్ కానిస్టేబుల్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల అధ్యాపకుడు కే.మహేందర్‌కు డాక్టరేట్

### అధ్యాపక బృందం ఆధ్వర్యంలో అభినందన సభ



నాగార్జునసాగర్ ఆగస్టు 8: మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకుడు కే.మహేందర్ కు ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాధవి లత, అధ్యాపక బృందం మాట్లాడుతూ పాలమూరు ఆణిముత్యం మహేందర్ కు డాక్టరేట్ రావడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా మహేందర్ ను అధ్యాపక బృందం అభినందించి సన్మానించారు.

# అర్హులందరికీ సొంత ఇండ్లు

**ప్రజా ప్రభుత్వంతోనే సొంతింటి కల సాకారం..**

**కాంగ్రెస్ పాలనతో అందరికీ మంచి రోజులు..**

**నిరుపేదల అభ్యున్నతే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం..**

**ఇండ్ల పంపిణీకి ఎమ్మెల్యే నాయిని ఎంతో చొరవ..**

**మరిన్ని ఇండ్లు ఇవ్వడానికైనా సిద్ధం..**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ఇండ్ల పంపిణీ సంతృప్తినిచ్చింది..**

**అర్హులందరికీ న్యాయం జరిగేలా చూస్తాం**

**డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ**

**కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని**



హన్మకొండ జిల్లా, వాయిస్ టుడే: రాష్ట్రంలో అర్హులైన ప్రతీ నిరుపేద కుటుంబం సొంతింటి కలను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమా చార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండలోని బాలసముద్రం అంబేద్కర్ నగర్ లో జీ ప్లస్ త్రీ విధానంలో నిర్మించిన 592 రెండు పడక గదుల ఇండ్లను పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి కలిసి మంత్రి పొంగులేటి కొబ్బరికాయ కొట్టి శిలా ఫలకాన్ని ఆవిష్కరించి మొదటి బ్లాకును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. లబ్దిదారులకు కేటాయించిన ఇండ్లను పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తదితరులను పలువురు లబ్ధిదారులకు నూతన వస్త్రాలను బహూకరించారు. నిరుపేదలమైన తమకు రెండు పడక గదుల ఇండ్లను కేటాయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్లు, 2బీహెచ్ కే ఇండ్ల పంపిణీ కార్యక్రమం హన్మకొండలోని కాళోజీ కళాక్షేత్రం లోని ఆడిటోరియంలో నిర్వహించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేయగా మంత్రి పొంగులేటి కంప్యూటర్ బటన్ ఆన్ చేసి ర్యాండమైజ్ లో లబ్దిదారులకు ఇండ్ల కేటాయింపు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇది పేదల ప్రభుత్వమని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం గత ప్రభుత్వ హయాంలో ప్రజాధనాన్ని ఖర్చు చేయాల్సినంత ఖర్చు చేసి పేదల కల, ఆశను నెరవేర్చలేదన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, నన్ను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పలుమార్లు కలిసి ఇండ్ల పంపిణీ గురించి ప్రస్తావించారన్నారు. రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపు జరిగిందన్నారు. పేదవారి కలను ప్రజా ప్రభుత్వం సా కారం చేసిందన్నారు. కట్టిన ఆరు సంవత్సరాలైనా గత పాలకులు ఇండ్లు ఇవ్వలేదన్నారు. ప్రైమ్ ల్యాండ్ అని, జీవనోపాధికి అన్ని ఈ ప్రాంతంలో ఉన్నాయన్నారు. ఇంకా అర్హులైన పేదవారికి స్థలం ఏరియాలో ఉంటున్న వారికి కూడా కేటాయిస్తామని, అలాంటి వారి జాబితాను కలెక్టర్ రూపొందిస్తే అదనంగా ఇండ్లను కేటాయిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నాలుగు విడతల్లో అర్హులందరికీ ఇళ్లు అందజేస్తామని మంత్రి పునరుద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా రానున్న మూడేళ్లలో 20లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. హన్మకొండలో ప్రారంభించిన డబుల్ బెడ్రూం ఇళ్లు ఈ పథకంలో భాగమేనని, పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి అన్నారు.

### అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు..

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల లాంటివని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. పేదల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. పదేళ్లలో గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, పాత కార్డులలో పిల్లల పేర్లు, కోడళ్ల పేర్లు నమోదు చేయలేని పరిస్థితి ఉండేదని దుయ్యబట్టారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17 లక్షల మంది పాత కార్డులలో కొత్తగా రేషన్ కార్డులలో చేర్చామని, రాష్ట్రవ్యాప్తంగా ఆరు లక్షల మందికి కొత్త కార్డులు ఇచ్చిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిదని అన్నారు. ప్రభుత్వం వరి పంట వేసిన ప్రతి రైతుకు మద్దతుగా నిలుస్తూ సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ను అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను తొమ్మిది రోజుల్లో 9వేల కోట్ల రూపాయలను జమ చేసిందన్నారు.

### నాకెంతో సంతృప్తిగా ఉంది: ఎమ్మెల్యే నాయిని

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పండగ వాతావరణంలో ఇండ్ల పంపిణీ కార్యక్రమం చేసుకోవడం ఎమ్మెల్యేగా తనకెంతో సంతృప్తిగా ఉందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. దాదాపుగా 60 లక్షల వ్యయమైన ఇండ్లను నిరుపేదలకు కేటాయించడం జరిగిందన్నారు. నిజమైన లబ్దిదారులకు ఇండ్లను కేటాయించడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. గుడిసెలు వేసుకున్న అందరికి ఇండ్లను కేటాయించామని, ఇంకా ఎవరైనా ఉన్నట్లయితే వారికి తప్పనిసరిగా న్యూశాయంపేటలో కేటాయిస్తామన్నారు. ఇంకా చాలామంది నిరుపేదలున్నారని, శాయంపేట, తదితర ప్రాంతంలో ప్రభుత్వ భూములు గుర్తించి అక్కడ కూడా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేలా కేటాయించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యే నాయిని కోరారు. ఇండ్లలో తాగునీరు, విద్యుత్, తదితర సౌకర్యాలను కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, కలెక్టర్ లు స్నేహ శబరీష్, దాక్టర్ సత్య శారద, కమిషనర్ ఛాహత్ బాజ్ పాయ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఈ.వి శ్రీనివాస్, నాయకులు బట్టి శ్రీనివాస్, బంక సంపత్ సరళ, కార్పొరేటర్లు తోట వెంకన్న, విజయ శ్రీ రజాలీ, మానస రాంప్రసాద్, మామిండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన మద్యం తాగి ప్రభుత్వ ఆఫీస్‌లో పడుకొన్న ఉద్యోగి



విజయనగరం జిల్లా వంగర తహసీల్దారు హరినారాయణరావు గురువారం మధ్యాహ్నం మద్యం తాగి నేలపై నిద్రపోయారు. సిబ్బందికి చెప్పి, గది బయట తాళాలు వేయించారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వెళ్లినవారు తహసీల్దారు ఎక్కడని అడిగితే.. క్షేత్ర పర్యటనకు వెళ్లారని సమాధానం చెప్పారు. కిటికీలో నుంచి చూడగా ఆయన పడుకుని ఉండటం గుర్తించి మీడియాకు సమాచారం ఇచ్చారు. తాళాలు తీయగా మద్యం మత్తులో ఆయన లేవలేని స్థితిలో ఊగుతూ.. సీట్లో కూర్చునేందుకు ప్రయత్నించి పడిపోయారు. మీడియా అక్కడకు చేరుకుని తహసీల్దారును ప్రశ్నించగా.. విధినిర్వహణలో అలసిపోయినట్లు సమాధానం ఇచ్చారు. ఇంతలో వీఆర్ఏ ఉదయ్ కుమార్ చేరుకుని బైక్ పై ఆయన్ను తీసుకెళ్లిపోయారు. ఈ విషయాన్ని ఆర్డీవో ఆశయ్య వద్ద ప్రస్తావించగా.. చాలారోజుల నుంచి ఆరోపణలు వస్తున్నాయని, మద్యం తాగి విధులకు రావడం నేరమన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

## స్వర్గీయ నారాయణకు నివాళులర్పించిన మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం, ఉపాధ్యక్షులు ఆవుల



హైదరాబాద్, ఆగస్టు8 (వాయిస్ టుడే ప్రతినిధి) : మున్నూరుకాపు సంఘం ప్రముఖులు కుంభం నర్సింహా తండ్రి స్వర్గీయ నారాయణ చిత్రపటానికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు, ఉపాధ్యక్షులు ఆవుల రామారావు తదితరులు పూలజల్లి ఘనంగా నివాళులర్పించారు.నారాయణ ఈనెల 5వతేదీన సాయంత్రం స్వర్గస్తులయ్యారు.ఈ సందర్భంగా వారి స్వగ్రామం నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్లలో శుక్రవారం సాయంత్రం దివంగత నారాయణ చిత్రపటానికి సర్దార్ పుటం పురుషోత్తమ రావుతో కలిసి సంఘం ప్రముఖులు ఆవుల రామారావు, పులిపాటి దామోదర్ లు పుష్పాంజలి ఘటించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.స్వర్గీయ నారాయణ కుమారులు నర్సింహ, శ్రీనివాస్, వారి కుటుంబ సభ్యులను పురుషోత్తమ రావు, రామారావు, దామోదర్ లు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కలెక్టర్‌కు రాఖీ కట్టిన మహిళా న్యాయవాదులు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 8: రక్షాబంధన్ పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం కొత్తగూడెం బార్ అసోసియేషన్ మహిళా న్యాయవాదులు కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట కి రాఖీ కట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జనపరెడ్డి గోపికృష్ణ న్యాయవాది జూనియర్ మహిళా న్యాయవాదులు ఆర్తి మక్కడ్, నకరికంటి ఉమా, యాస మౌనిక, అరుణ లత, అలేఖ్య తదితర న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొని కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి సబ్ కలెక్టర్ భద్రాచలం కి రాఖీ కట్టడం జరిగింది.

# స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్



సూర్యాపేట ,ఆగస్టు 8(వాయిస్ టుడే ప్రతినిధి): స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా ఎస్పి కే నరసింహా, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్వాతంత్ర దినోత్సవం ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ వారు పరేడ్ కి సంబంధించి ఏర్పాట్లు చేయాలని, గ్రౌండ్ ఆర్&బి శాఖ, స్టేజ్ ఏర్పాట్లు, స్వాతంత్ర సమరయోధుల జాబితా తయారు చేయాలని ఆర్డీవోకు సూచించారు, హెల్త్ డిపార్ట్మెంట్ హెల్త్ క్యాంపు పెట్టాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు,108 వాహనం అందుబాటులో ఉంచాలని, మున్సిపాలిటీ శాఖ వారు త్రాగు నీరు, శానిటేషన్ చేయాలని ఉపన్యాస ప్రతులు సిపిఓ తయారు చేయాలని, ఫైర్ డిపార్ట్మెంట్ ఫైర్ సేఫ్టీ పరికరాలతో సిద్ధంగా ఉండాలని, విద్యుత్ సరఫరా ఎలక్ట్రిసిటీ వాళ్లు చూసుకోవాలని కలెక్టర్ అన్నారు. డిఆర్డిఏ, మెప్మా, బి డబ్ల్యు ఓ, విద్యాశాఖ, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ, లేబర్,ఇండస్ట్రీస్ , ఇరిగేషన్, హౌజింగ్, హెల్త్ డిపార్ట్మెంట్, ఫైర్, ఎస్సీ ఎస్టీ మైనారిటీస్, బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లు వారు తమ శాఖకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలని, పోలీస్ డిపార్ట్మెంట్ వారు షీ టీమ్స్, భరోసా ఆయుధాలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని, సాంస్కృతి కార్యక్రమాలు 25 నిమిషాలు మించ రాదని, బాల భవన్, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు అవకాశం ఇవ్వాలని, కష్టపడి పని చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే ప్రశంస పత్రాలు ఇచ్చుటకు సంబంధించిన శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపాలని , స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో తప్పనిసరిగా ప్రతి ఉద్యోగి పాల్గొనాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు, సూర్యాపేట ఆర్డిఓ వేణు మాధవ్, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.